వనవాసం

నవతెలంగాణ వేములపల్లి



గ్రామానికి కీడు వచ్చిందని ఊరు వదిలి ఒక్కరోజు వనవాసం చేసిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో తెల్లవారకముందే ప్రజలంతా ఇంటి ముందు శుభ్రం చేయకుండా, ఇంట్లో వంట వార్పు చేయకుండా ఇండ్లను వదిలేసి సూర్యోదయం కాకముందే ఊరికి దూరంగా వెళ్లి ఒక్కరోజు వనవాసం నిర్వహించారు. రెండు నెలలుగా వరుస మరణాలు సంభవించడంతో గ్రామానికి కీడు వచ్చిందని గ్రామస్తులు ఇలా వనవాసం వెళ్లినట్టు తెలిపారు. ఏదేమైనప్పటికీ గ్రామం జాతీయ రహదారి వెంట ఉండడంతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన గ్రామస్తులు పడుతున్నారు. ఇదే విధంగా సమీపంలో మిల్లులు కాలుష్యాన్ని వెదజల్లడంతో అనారోగ్యం బారిన పడి మరణాలు కూడా ఎక్కువ సంభవిస్తున్నాయి. అధికారులు గ్రామాన్ని సందర్శించి మరణాలకు గల కారణాలను శోధించాలని పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి వారి కల్యాణమహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారితో కలిసి హాజరయ్యారు.అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, వేణుగోపాలస్వామి ఆలయ చైర్మెన్ నర్రా మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు .

సాగు, తాగు నీరు సాధన కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

- ప్రాజెక్టుల పూర్తి కోసం అధిక నిధులను కేటాయించాలి
- మతవిద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గంలో సాగు తాగునీరు లేక అల్లాడుతున్న రైతులకు , ప్రజలకు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేంతవరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కాల్వలపల్లి గ్రామంలో ఎర్రగోపాల్ నగరంలో నిర్వహించిన ఆ పార్టీ ఎనిమిదవ మండల మహాసభనుద్దేశించి ఆయన మాట్లాడారు.మునుగోడు, దేవరకొండ ప్రాంతంలోని ప్రజలు అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారికి అవసరమైన సాగు,తాగు నీరు లేకపోవడంతో వర్షంపై ఆధారపడి పంటలు సాగుచేసిన రైతులకు సరైన సాగు రాక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా పాలించాల్సిందిపోయి మతవిద్వేషాలను రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని మండిపడ్డారు. ప్రజాసంక్షేమం కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు పెత్తందారులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వసంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు.పేద ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఉమ్మడినల్గొండ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు అధిక నిధులను కేటాయించాలని కోరారు.మునుగోడు దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు డిండి ఎత్తిపోతలపథకం,చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం మాట్లాడుతూ మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.రోడ్డు మార్గం ఉన్న ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . గ్రామాలలో సీసీరోడ్లు, మురికి కాలువ నిర్మాణం సక్రమంగా లేక ప్రజలు అనారోగ్య పాడిన పడుతున్నారని పేర్కొన్నారు.గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం మురికి కాల్వలను నిర్మాణం చేపట్టేందుకు గ్రామాలలో అనేక ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ మండల మహాసభలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాల నిర్వహించేందుకు ఎంతోఉపయోగపడతాయని తెలిపారు.యువత చెడువ్యసనాలకు అలవాటు పడి యుక్తవయస్సులో జైలు జీవితాలను అనుభవిస్తున్నారని వాపోయారు.చెడు వ్యసనాల అలవాటు పడకుండా ప్రజలకు అవసరమైన పోరాటాల వైపు ఉండి పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ మహాసభ సాగర్ల మల్లేష్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్,మండల కమిటీ సభ్యులు వరికుప్పలముత్యాలు, వేముల లింగస్వామి, యాట యాదయ్య , వడ్లమూడి హనుమయ్య శివర్ల వీరమల్లు, పగడాల కాంతయ్య, కొంక రాజయ్య, ఎట్టయ్య, దొండ వెంకన్న, కట్ట లింగస్వామి, వంటెపాక అయోధ్య పి.పరమేష్, పగిళ్ల సైదులు , పి.మధు తదితరులు పాల్గొన్నారు.



త్వరలోనే రూ.30 కోట్లతో ఘాట్‌రోడ్డునిర్మాణం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మజీద్ నుండి ప్రారంభమైన సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి గంధోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ కష్టాలు, ఆపదలో ఉన్నవారు మొక్కుకొని దర్శించుకునే సయ్యద్ లతీఫుల్ల షా ఖాద్రి దర్గాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. వారం రోజులపాటు జరుగుతున్న సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని అన్నారు.ఈ ఉర్స్, దర్గా భివృద్ధిలో భాగంగా గతంలో గుట్ట పైకి వెళ్లేందుకు మెట్లు, కమాన్, ఇతర అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. హిందూ, ముస్లింలు కులమతాలకతీతంగా గుట్టపైకి వెళ్లి సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రిని దర్శించుకునేందుకు త్వరలోనే సుమారు 30 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్రపవార్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్గొండ ఇన్‌చార్జి ఆర్డీఓ శ్రీదేవి, డీఎస్పీ శివరాం రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల అవగాహన కల్పించి, క్రీడలను పెంపొందించేందుకు ఉద్దేశించి చేపట్టిన సీఎం కప్ క్రీడలలో భాగంగా నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ గురువారం నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకోగా, మంత్రి క్లాక్ టవర్ వద్ద టార్చ్ ర్యాలీ జ్యోతిని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక సామర్థ్యం తో పాటు, మానసిక సామర్థ్యం పెరుగుతుందని, ప్రత్యేకించి విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడలలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందు ఉంచేందుకు ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపడుతున్నదని, ఇందులో భాగంగా వివిధ రకాల క్రీడలలో పతకాలు పొందిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలతో పాటు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం క్రీడా కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని టార్చ్ ర్యాలీని అందుకున్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-నిడమనూరు

రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మెన్ అంకతి సత్యం తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రయోజనాల కోసం చేపట్టాల్సిన అవసరాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్నలకు మద్దతుగాగా బోనస్ ఐదు వందలు అందిస్తుందని తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యడవల్లి రంగశాయి రెడ్డి ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఎంపీ రగువీర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్నవిరయ్య మేరెడ్డి వెంకటరమణ పగిళ్ల శివ మార్కెట్ సెక్రటరీ చందర్ రావు తదితరులు ఉన్నారు.

స్వచ్ఛమైన మంచినీరు అందించాలి

నవతెలంగాణ-వేములపల్లి

గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి అందించేందుకు కృషి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ఎం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ మంచినీటి సరఫరా సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఇ వెంకట్ రెడ్డి, ఏఈ గంగాభవాని, జిల్లా చేతిపంపు శిక్షకులు ప్రసాదు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

నవతెలంగాణ-చింతపల్లి

ఆదికవి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమాకాంత్ శర్మ మహర్షిని స్మరిస్తూ వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ఆర్ఐ సునీత జూనియర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్లు అలివేలు, నవీన, స్పందన, రంగి బాయ్, ఏ ఎస్ ఓ గోవర్ధన్, ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, యాదయ్య తదితరులున్నారు.

బాలల పరిరక్షణపై అవగాహన

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని దామెర భీమనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహలు,బాలల పై లైంగిక వేదిపులు, లింగ వివక్షత, బాల కార్మికులు,అక్రమ దత్తాత,చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైసర్ యశోద,ఐసిపిఎస్ సిబ్బంది రాము, ప్రధానోపాధ్యాయులు సంజీవ్ రావ్,లచ్చిరామ్, పాఠశాల ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

సాగర్లో కొనసాగుతున్న నీటి విడుదల

నవ తెలంగాణ-నాగర్జున సాగర్

సాగర్ జలాశయానికి ఎగువ నుండి వస్తున్న వరద నీరు కొనసాగుతూ ఉండడంతో గురువారం సైతం గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతూ ఉంది. కాగా శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు వస్తున్న నీటి పరిమాణం కొద్ది మేరకు తగ్గడంతో గురువారం నాడు నాలుగేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి దిగువనకు నీటి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు 78997 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా సాగర్ జలాశయం 590 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టంతో ఉండడంతో వచ్చిన నీటిని మొత్తం బయటికి విడుదల చేస్తున్నారు.

అనుమానాస్పదంగా బాలుడు మృతి

నవతెలంగాణపెద్దఅడిశర్లపల్లి

మండలంలోని మునావత్ తండాలో బాలుడు అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గుడిపల్లి ఎస్సై డి నరసింహులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మునావత్ తండాకు చెందిన మునావత్ మోహన్ కుటుంబ సభ్యులకు, అతని పాలివారైనా బెల్లు కుటుంబ సభ్యులకు కొంతకాలంగా భూతగాదాలు జరుగుతున్నాయని, ఈ క్రమంలోనే బుధవారం పోలం వద్ద ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. అదే రోజు సాయంత్రం మోహన్ పెద్ద కుమారుడు ఏడవ తరగతి చదివే మునావత్ దత్తు(13) తన ఇంటిలో కిటికీకి ఉరేసుకొని అనుమానాస్పదంగా మృతి చెందాడు. మోహన్ తన కుమారుని మృతికి బెల్లు కుటుంబ సభ్యులే కారణమని అనుమానం వ్యక్తం చేయడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. బాలుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపారు. మోహన్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గురువారం ఉదయం కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ్ గౌడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి, స్థానికులను, కుటుంబ సభ్యులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని దుగ్యాల గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆదర్శ పాఠశాల, కళాశాలలో సమయ అధారిత ఉపాధ్యాయులుగా గణితం బోదించుటకు గణితంలో పీజీ, బీఈడీ చేసిన అర్హులైన అభ్యర్థులు ఈ నెల 19వ తేది వరకు తమ సర్టిఫికెట్స్‌తో పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

పాలీష్ చేసిన అక్రమ రవాణా చేస్తున్న నిందితుల అరెస్టు

- 504.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం రెండులారీలు స్వాధీనం

ఎస్పీ శరత్ చంద్రపవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



పీడీఎస్ బియ్యాన్ని మిల్లులలో పాలిష్ చేసి అక్రమ రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసి రూ.18 లక్షల విలువ గల 504.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం, రెండు లారీ స్వాధీనం చేసినట్లు ఎస్పీ శరత్ చంద్రపవార్ పేర్కొన్నారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అరెస్టుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. పీడీఎస్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఎస్పీ ఆదేశాలతో పోలీస్ వారు పౌర సరఫరాల అధికారులతో కలిసి వాడపల్లి గ్రామ శివారులోని ఆర్టీఏ బార్డర్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు.తనిఖీ గురువారం ఉదయం సుమారు 6.30 గంటల సమయంలో ఆంధ్రప్రదేశ్ వైపు నుండి తెలంగాణవైపునకు కేఏ 56 2700 నెంబర్ గల ఒక లారీలో 245.40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దార్ ఎస్.కె.జావీద్ వాడపల్లి పోలీస్ వారి సంయుక్తంగా పట్టుకున్నారు.గురువారం ఇదే క్రమంలో దాదాపు రూ.8 లక్షల విలువ గల 250 కింటాళ్ల అక్రమ పీడీఎస్ బియ్యాన్ని లారీ నెంబర్ డీజే 25యూ 2727 గల వాహనంలో బాపట్ల నుండి గుజరాత్‌కు తరలిస్తున్న పీడీఎస్ రైస్‌ను పౌరసరఫరాల అధికారుల సమక్షంలో స్వాధీనపరుచుకొని డ్రైవరు బీమయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.పాలిష్ చేసిన బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ నుండి కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ , రాజస్తాన్ లకు నిందితులు రవాణా చేస్తున్నట్టు విచారణలో తేలింది.బియ్యం విలువ రూ.18 లక్షలు ఉంటుంది.కొన్నేండ్లుగా ఏపీలోని బాపట్ల పట్టణానికి చెందిన చీమకుర్తి సుధాకర్ బాపట్లలోని తన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర అయ్యప్ప ట్రేడర్స్‌లో రైతుల నుండి సేకరించిన వడ్లతో పాటు డీఎస్ రైస్‌ను గుంటూరు, బాపట్ల నరసరావుపేటలలో తక్కువ ధరకు కొనుగోలు చేసి తన యొక్క మిల్లులో వాటిని సన్నబియ్యం వలె పాలిష్ చేసిన తదుపరి అట్టి వాటిని 25 కేజీ,30 కేజీల ప్లాస్టిక్ సూపర్‌బ్యాగ్‌లలో పార్సిల్ చేసి , వాటికి సంబంధించి నకిలీ బిల్లులు కూడా తయారు చేసి ఎవరికి అనుమానం రాకుండా తనకు తెలిసిన అశోక్ అనే గుంటూర్‌కు చెందిన ఏజెంట్ ద్వారా నెలకు 10 నుండి 12 లారీల లోడ్లను ఆంధ్రప్రదేశ్ సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్తాన్ లకు రవాణా చేస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నాడు. ఇదే క్రమంలో గురువారం కర్ణాటక రాష్ట్రనికి చెందిన సయ్యద్ సలావుద్దీన్ యొక్క కే ఏ 56 2700 నెంబర్ గల లారీలో లోడ్ చేసి అట్టి వాటిని అశోక్ , సుధాకర్‌లు తెలంగాణ మీదుగా ముంబాయికి తరలించే క్రమంలో పీడీఎస్ బియ్యం గల లారీలను పోలీసులు పట్టుకున్నారు.వాటి యజమానులపై కేసు నమోదు చేశారు.ఈ కేసును చాకచక్యంగా పట్టుబడి చేసిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో వాడపల్లి ఎస్సై రవి, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. .

పారదర్శకంగా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కేతెపల్లి



పేదల ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు డిమాండ్ చేశారు.గురువారం కేతేపల్లి మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇతర సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం ఇందిరమ్మ కమిటీలలో నియమించే వ్యక్తులను రాజకీయాలకతీతంగా పారదర్శకంగా పనిచేసే వ్యక్తులను నియమించాలన్నారు. అలా జరిగితేనే అసలైన పేదలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వేగవంతంగా అమలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు,మాజీ మండల కార్యదర్శి లక్కపాక రాజు, మండల నాయకులు వీరబోయిన సౌడయ్య బండమీది అంజయ్య జటంగి లింగయ్య నాగమల్ల వెంకన్న పాల్గొన్నారు.

కళాశాలల బంద్ తాత్కాలిక విరమణ

- నేటి నుండి పునర్‌ప్రారంభం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరుతూ మూడు రోజులుగా కొనసాగుతున్న డిగ్రీ, పీజీ కళాశాలల బంద్‌ను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు మారం నాగేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం ఇచ్చిన హామీ మేరకు బంద్‌ను విరమించామని పేర్కొన్నారు.గతేడాది జారీ చేసిన టోకెన్ల మొత్తాన్ని వారం రోజులలో విడుదల చేస్తామని టీపీడీపీఎంఏ సంఘం రాష్ట్ర నాయకత్వంతో జరిపిన చర్చలలో ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం హామీ ఇచ్చినట్లు తెలిపారు.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బంద్‌ను తాత్కాలికంగా విరమించి, శుక్రవారం నుండి కళాశాలలను పునర్‌ప్రారంభిస్తామని తెలిపారు.ప్రభుత్వంతో చర్చించడంలో సహకరించిన బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అర్.కృష్ణయ్య, టీపీడీపీఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా. బి.సూర్యనారాయణరెడ్డి, కారదర్శి వై.రామకృష్ణ, కళాశాలల యజమానులకు, అధ్యాపక మిత్రులకు, విదార్థి సంఘం నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో పలువురు కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులను విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నకిలి పురుగు మందులను విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని డీఏవో శ్రవణ్‌కుమార్ పోలీసులను కోరారు.గురువారం మిర్యాలగూడ మండలంలో యేచూరి శ్రీనివాస్‌రావు ఫర్టిలైజర్స్, సీడ్స్ 4 పెస్టిసైడ్స్ షాపులను తనిఖీ చేయగా అందులో సింజెంట కంపెనీకి చెందిన నకిలీ పురుగు మందులను గుర్తించినట్లు తెలిపారు. 11.5కిలోల స్టాక్‌ను గుర్తించగా దాని విలువ సుమారు 53వేలు ఉంటుందని తెలిపారు.ఈ విషయంపై పూర్తిగా విచారించామని, నకిలి పురుగు మందులు అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణలో దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నుంచి వచ్చినట్లు తేలిందన్నారు. అక్కడికి వెళ్లి విచారించి తనిఖీలు చేశామని తెలిపారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఏవో దేవ్‌సింగ్, ఏవో సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం మండల వైద్యాధికారిగా రాజేశ్‌కుమార్

నవతెలంగాణ-శాలిగౌరారం

శాలిగౌరారం మండల వైద్యాధికారిగా డాక్టర్ నాగెల్లి రాజేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.డాక్టర్ రాజేష్ గతంలో కట్టంగూర్ వైద్యాధికారిగా పని చేసి ఇక్కడికి బదిలీ పై వచ్చారు.గతం లో శాలిగౌరారం మండల డాక్టర్‌గా పనిచేసిన సూర్య శిల్ప నల్గొండ అర్బన్‌ట పానగల్ ఊ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు.శాలిగౌరారం రెండో వైద్యాధికారిగా డాక్టర్ వెంకటేష్ ఓగోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఇక్కడికి బదిలీపై రానున్నారు.

సీసీఐ కొనుగోలుకేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీసీఐ కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లాలో సుమారు ఐదున్నర లక్షల ఎకరాల్లో రైతులు పత్తిపంటను సాగు చేశారని పేర్కొన్నారు.ఇప్పటివరకు సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో చాలా గ్రామాలలో మధ్య దళారులపై ఆధారపడి తక్కువ ధరకు అమ్ముకుంటున్నారని చెప్పారు. పత్తివేసిన ప్రారంభంలో ఆనావృష్టి, పత్తి పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు ఎక్కువ పడడంతో రైతులకు ఎక్కువ నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.పత్తి విత్తనాలకు, ఎరువులకు,పెస్టిసైడ్స్ ధరలు పెరగడంతో పత్తి సాగుకు ఈ ఏడాది ఎక్కువ ఖర్చయ్యిందన్నారు.ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంతో ఎక్కువ మంది పత్తి సాగు చేసే రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. పత్తి పంటకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతే రైతులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి

నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

నవతెలంగాణ-అనుముల



విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సూచించారు. గురువారం నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మిర్యాలగూడ డివిజన్ స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంపిక పోటీలను ప్రారంభించి మాట్లాడారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రీడలకు సంబంధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను నియోజకవర్గ క్రీడలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మెన్ కలసాని చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి, ఎంఈఓ గుండా కృష్ణమూర్తి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కాకునూరు నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపేందర్ పీఈటీలు కుతాటి మురళి, లెనిన్ బాబు, శోభారాణి, కోడుమూరు వెంకటరామిరెడ్డి, రాంబాబు, కర్నాటి రామ్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభ చాటే విధంగా విద్యను బోధించాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధించి పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ చాటే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కొండమల్లేపల్లి మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరరావు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయం నందు మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమన్వయ సమావేశంలో పాల్గొని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసేటువంటి ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని చదువు విషయంలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులు పరీక్ష ఫలితాలలో మంచి ప్రతిభ కనబరిచే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వింజమూరు విద్యార్థికి గోల్డ్ మెడల్

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని వింజమూరు గ్రామానికి చెందిన ఆరేకంటి సాయిబాబా హైదరాబాదులోని సిటీ కాలేజీలో డిగ్రీ సీట్ సాధించి ఎస్సీ హాస్టల్లో ఉంటూ కష్టపడి చదివి ఎంఏ డిగ్రీ తెలుగులో ఫైనల్‌లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత కనబరిచి సిటీ కాలేజీలోనే టాప్ విద్యార్థిగా ఆరేకంటి సాయిబాబా ఉత్తీర్ణత సాధించాడు. దీంతో సిటీ కాలేజ్ యూనివర్సిటీలో యాజమాన్యం గోల్డ్ మెడల్ అందజేశారు. ప్రస్తుతం ఆరేకంటి సాయిబాబా ఇబ్రహీంపట్నం బీఈడీ కాలేజీలో బీఈడీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం చదువుతున్నాడు. తన చదువు కొరకు సహాయం కోసం ఎవరైనా దాతలు ముందుకు రావాలని కోరాడు. తెలుగులో ఉన్నత పట్టా గోల్డ్ మెడల్ సాధించినందుకు వింజమూరు గ్రామంలోని పెద్దలు రాజకీయ నాయకులు ప్రముఖులు స్నేహితులు ఆరె కంటి సాయిబాబాని అభినందించారు.

ఐకేపీ కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కట్టంగూర్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. గురువారం మండలంలోని ఐటీపాముల, కురుమర్తి,చెరువు అన్నారం గ్రామాలలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందేందుకు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ శేఖర్‌రెడ్డి,ఎమ్మెస్ఓ కోటేశ్వరరావు,తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి,నాయకులు పెద్దిచుక్కయ్య,వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, పెద్దియాదగిరి,కొండ లింగస్వామి, రెడ్డిపల్లి సాగర్,ఏపీఎం సైదులు, ఏపీఓ రామ్మోహన్, సీసీలు శంకర్, వెంకన్న పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నాయకులు రమణయ్య మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



సీపీఐ(ఎం) తిప్పర్తి మండల కమిటీ సభ్యులు గంటకంపు రమణయ్య అనారోగ్యంతో గంగినపాలెం గ్రామంలో గురువారం రాత్రి మరణించారు. ఆయన మృతి పట్ల సీపీఐ(ఎం) నల్గొండ జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రగాఢసానుభూతి తెలిపారు.రమణయ్య విద్యార్థి, యువజన,కేవీపీఎస్ రంగాలలో పనిచేశారని గుర్తు చేశారు. కేవీపీఎస్ మండల బాధ్యులుగా, పార్టీ మండల కమిటీ సభ్యులుగా ప్రస్తుతం పని చేస్తున్నారు.ఆయన మరణం ఆ కుటుంబ సభ్యులకు, సీపీఐ(ఎం)కు తీరనిలోటన్నారు.అంత్యక్రియలు తిప్పర్తి మండలం గంగనపాలెం గ్రామంలో శుక్రవారం జరుగుతాయని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

నవతెలంగాణ-చిట్యాల

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూటీఎస్ కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డివిఎస్ ఫన్నీ తెలిపారు. గురువారం త్వరలో జరగబోయే నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కొరకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని మండలంలోని వెలిమినేడు జిల్లా పరిషత్ పాఠశాల, చిట్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో ఓటర్స్ నమోదుకార్యక్రమంలో ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుంకరి భిక్షంగౌడ్, మేకల జానారెడ్డి, కంచరకుట్ల సుధాకర్ రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పి.వెంకట్రావు, అజిత, సైదులు, భిక్షపతి, వల్లం నాగరాజు, గోవర్ధన్, వెంకటరెడ్డి, చిలకల నాగరాజు, శరత్, శ్రీనివాసచారి, నర్సిరెడ్డి, గోగిఖర్ మాధవి ,కవిత పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో లాలయ్య అధ్యక్షతన నిర్వహించిన రైస్ మిల్ డ్రైవర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక రైస్ మిల్ డ్రైవర్లకు గతంలో కంటే మెరుగైన వేతనాలు అందజేసేందుకు యాజమాన్యాలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శాఖ కార్యదర్శులు చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, నాయకులు మామిడి వీరబాబు, జానకి రాములు, కనకయ్య, గడ్డం గోపాల్, ఆకం రామారావు, పిడమర్తి శ్రీను, తురక రమేష్ , అంజి స్వామి, నాగరాజు, ములకలపల్లి నరసింహారావు, చింతకాయల శ్రీను, చింతకాయల సైదులు , కంకణాల రామయ్య, బైరి ఎల్లప్ప, బాలయ్య పాల్గొన్నారు.

ఎడ్ల సైదులు చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నేరేడుచర్ల



సీపీఐ(ఎం) పట్టణ శాఖ కార్యదర్శి ఎడ్ల సైదులు సంతాప సభను గురువారం నేరేడుచర్ల పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు మాట్లాడుతూ సైదులు పార్టీలో, ప్రజాసంఘాలలో చురుకైన కార్యకర్తగా పనిచేశారన్నారు. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన ఆయన పార్టీ ఎడల విశ్వాసంతో పని చేశారని అన్నారు. సైదులు మృతి తీరని లోటన్నారు. ఈ సంతాన సభకు పట్టణ కార్యదర్శి కోదమగుండ్ల నగేష్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కందగట్ల అనంత ప్రకాష్ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను మాజీ ఎంపీటీసీ ముషం నరసింహ నాయకులు నీలా రామ్మూర్తి, మర్రి నాగేశ్వరరావు, పాతూరి శ్రీనివాస్ రావు, కట్టా మధు, అనగంటి మీనయ్య, సట్టు శ్రీను, బొల్లెపల్లి శీను, గుర్రం ఏసు, వెంకటేశ్వర్లు, ఎడవల్లి చంద్రయ్య మరియు కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి



- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ప్రయివేట్ కాలేజీ యాజమాన్యాలు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ అనుబంధం జిల్లా జనరల్ సెక్రెటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు తీకుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ప్రయివేట్ జూనియర్ వివిధ కళాశాలలో మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి మాట్లాడారు. ప్రయివేటు యజమాన్యాలు అద్దె చెల్లించలేని దుస్థితి దాపురించిందని, అధ్యాపకులకు వేతనాలు చెల్లించే పరిస్థితి లేదని వాపోయారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించడానికి కనీసం అప్పు చేసి చెల్లిద్దామంటే ఎవరూ ఇచ్చే పరిస్థితి లేదని వాపోయారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరలో పెండింగ్‌లో ఉన్న రూ.650 కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి. అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ త్యాగరాజు, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి, నరేందర్, మహర్షి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి , ప్రిన్సిపాల్ పి, నగేష్,వైస్ ప్రిన్సిపాల్ జి, రమాదేవి,ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సత్యంబాబు, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి,సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సూర్యాపేట: ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే చెల్లించాలని తెలంగాణ ప్రయివేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అనుబంధం జిల్లా జనరల్ సెక్రెటరీ సైదారావు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కమిటీ సభ్యులు తీకుల శ్రీనివాస్ రెడ్డిలు డిమాండ్ చేశారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని కోరుతూ గురువారం స్థానిక ఎన్టీఆర్ పార్క్ వద్ద నిర్వహించిన బైక్ ర్యాలీని ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రైవేటు యజమాన్యాలు అద్దె చెల్లించలేని దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించే పరిస్థితి లేదని వాపోయారు. అధ్యాపకులకు వేతనాలు చెల్లించడానికి



కనీసం అప్పు చేసి చెల్లిద్దామంటే ఎవరు ఇచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ప్రైవేట్ కళాశాలలను, అధ్యాపకులను ఆదుకుంటామని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నీటి మూటలు గానే మిగిలాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరలో పెండింగ్ లో ఉన్న 650 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ డి అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్, ఆర్ కె ఎల్ కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, గౌతమి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి నరేందర్, మహర్షి డిగ్రీ కళాశాల డైరెక్టర్ లు పిన్నం రవి, రాజశేఖర్, ప్రిన్సిపాల్ నగేష్, ప్రతిభ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సత్యం బాబు, శ్రీనిధి కళాశాల కరస్పాండెంట్ యాదవ రెడ్డి,సాయి గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భగవాన్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు



సీఎం కప్-2024 టార్చ్‌ని వెలిగించి ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

నవ తెలంగాణ-సూర్యాపేట

క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సీఎం కప్ -2024 టార్చ్‌ని గురువారం స్థానిక ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఎస్పి సన్ ప్రీత్ సింగ్‌తో కలిసి ఆయన జ్యోతి వెలిగించిన అనంతరం ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువు తోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఓలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం తేచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడ లకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేత కోసం క్రీడా కారులతో సి యం కప్ -2024 టార్చ్ ని రాష్ట్రమంతా పర్యటన చేస్తున్నారని పేర్కొన్నారు.సీఎం కప్ -2024 టార్చ్ ర్యాలీ ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు తీశారు.ఈ కార్యక్రమం లో రేజిలింగ్ కోచ్ నందకిషోర్, నోడల్ అధికారి మధు , స్పోర్ట్స్ స్కూల్ స్పోర్ట్స్ అధికారిబ ఆర్ కె బోస్ , చీఫ్ అథ్లెటిక్ కోచ్ యం డి గౌస్ ,డి వై ఎస్ ఓ రామ చంద్రరావు, అదనపు ఎస్ పి జనార్దన్ రెడ్డి,క్రీడా కారులు,పి ఈ టి లు, ఉపాధ్యాయులు, యువజన సంఘం నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ఎస్ సేవలు ఇలాగే కొనసాగాలి

నవతెలంగాణ-చిలుకూరు

డీఆర్ఎస్ సేవలు ముందు ముందు ఇలాగే కొనసాగాలని ఎంఈఓ గురవయ్య అన్నారు. గురువారం మండలంలోని పాలేన్నారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు డిఆర్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ సైదిరెడ్డి ఒకటో తరగతి నుండి పదో తరగతి 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఐడి కార్డ్స్ బెల్టు డైరీలను బహూకరించగా వాటిని విద్యార్థులకు అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఆర్ఎస్ ఫౌండేషన్ రానున్న రోజులలో మరింత ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బూర లక్ష్మీనారాయణ పాఠశాల హెచ్ఎం జి కృష్ణయ్య పాఠశాల చైర్మన్ ఎం రమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు గురువారెడ్డి జ్యోతి పవన్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

యువత స్వయంకృషితో అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-గరిడేపల్లి



వ్యాపార రంగంలో యువత స్వయంకృషితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ అల్లం ప్రభాకర్ రెడ్డి, సీఐ గజ్జ చలమంద రాజు అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన హైదరాబాద్ అమృతుల్య బెల్లం చాయ్ ని వారు గురువారం ప్రారంభించారు. రుచికరమైన టి ని అందించి వినియోగాల మన్నలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల బోయిన నవీన్, బెల్లంకొండ బాలకృష్ణ, కుక్కడపు వినయ్, విజయ్ కానుగు సోమయ్య పెండ వెంకట రాములు గుర్రం నర్సిరెడ్డి రాగిరెడ్డి చంద్రారెడ్డి కొలిపాక కృష్ణ సొంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

మంచినీటి సహాయకుల శిక్షణాతరగతులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో మంచినీటి సహాయకులకు గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఈ మోహన్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం గ్రామపంచాయతీల్లో తాగునీటి సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చేతి పంపుల నిర్వహణ, మరమ్మతుల గురించి అవగాహన కల్పించారు. అంతేకాక మరియు మంచి నీటి నాణ్యతను పరిశీలించే విధానం, క్లోరినేషన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్లుఎస్ ఏఈ కె శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సంజీవయ్య, మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని తొండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నెమరుగొమ్ముల శ్రీధర్‌రావు సతీమణి నెమరుగొమ్ముల రజిత ఇటీవల మరణించడంతో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఈ కార్యక్రమంలో వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, నరోత్తం రెడ్డి, బర్ల వెంకన్న, దయా యాదవ్ తదితర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'టీబీ వ్యాధి అంతం అందరి బాధ్యత'

నవతెలంగాణ-పెన్ పహాడ్

టీబీవ్యాధి అంతం అందరి బాధ్యత అని హెచ్ఈఓ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన క్యాంపులో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, తెమడతో రక్తం పడటం, ఆకలి మందగించటం వంటి వారిని గుర్తించి టీబీ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హేల్త్ సూపర్ వైజర్ జానకమ్మ, ఏఎన్ఎం నాగలక్ష్మి, ప్రిన్సి, ఆశాలు ఇందిర, నాగలక్ష్మి విజయ, రేణుక పాల్గొన్నారు.

సీతారామాంజనేయ దేవాలయానికి విరాళం

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని మొగ్గయ్య గూడెం గ్రామంలోని శ్రీ సీతారామ ఆంజనేయలక్ష్మణ స్వామి దేవాలయానికి హైదరాబాద్‌కు చెందిన గంగవెల్లి నీరజ సోమేశ్వరరావు దంపతులు ధూప, దీప హారతికి కావలసిన నూనె, పూజా సామాగ్రి అందించారు. తామ తర్వాత వారసులు బ్రతికి ఉన్నంతకాలం దేవాలయానికి దాతగా సమర్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొనకంచి వీరభద్రయ్య, భూక్య వెంకన్న, బెక్కం లక్ష్మీనరసయ్య, బుద్ధి లావణ్య, కళావతి, మంజుల, భారతమ్మ రేణుకమ్మ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి ఘనసన్మానం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల పరిధిలో గుడితండ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు గోసుల వెంకన్నను గురువారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశ కార్యక్రమానికి ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జయపాల్ నాయక్ పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని మారుమూల గిరిజన తండ,ఎలాంటి బస్సు సౌకర్యాలు లేనప్పటికీ గుడితండ లోని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడానికి ప్రతిరోజు సూర్యాపేట నుండి సమయానికి వచ్చేవారని అన్నారు. గోసుల వెంకన్న సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించేవాడని,పాఠశాల బలోపేతానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత,వీర నాయక్,లాలు నాయక్,రవి, పార్వతి,బిచ్చ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య !

నవతెలంగాణ-గరిడేపల్లి

పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని గానుగుబండ గ్రామంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ దస్తగిరి(48) ఇటీవల కొత్త ఇంటిని నిర్మాణం చేసి అప్పులు కావడంతో అప్పులబాధ తట్టుకోలేక పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న మోడీ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ప్రజల సంపదను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం విమర్శించారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణ శాఖ మహాసభలలో భాగంగా సీపీఐ(ఎం) మూడో శాఖ నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బీజేపీ దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల



రుణమాఫీ తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు . ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు పులిచింతల లక్ష్మమ్మ ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా సిపిఎం మూడవ శాఖ కార్యదర్శిగా దుగ్గి వేణు, సహాయ కార్యదర్శిగా మీసాల వీరబాబుల ను ఏకగ్రీవంగాఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు ,శీలం శ్రీను , పోషణ బోయిన హుస్సేన్ , రేపాకుల మురళి ,మీసాల వీరబాబు, అన్నపూర్ణ, దుగ్గి నాగమణి ,కల్పన ,దుగ్గి సాయిబాబా, వేణు, తాటికొండ కిషోర్ ,ఇందిరాల శ్రీను, సురేఖ ,ఇందిరాల రాము, గురుమూర్తి, గుడెపు వీరబాబు , రాజ్ కుమార్, సీతయ్య, సైదులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో గురువారం ఎమ్మెల్యే మందుల సామేలు మున్సిపాలిటీ అభివృద్ధి పనుల్లో భాగంగా సుడిగాలి పర్యటన నిర్వహించి పలు కార్యక్రమాలకు శంకుస్థాపన గావించారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో ఈఎల్ఎస్ఆర్ నిర్మాణం అమృత్ 2.0 మరియు టియు ఎఫ్ఐడిసి ఆధ్వర్యంలో దాదాపు 8 కోట్ల నిదులతో త్రాగునీరు సరఫరా అభివృద్ధి పథకం, మరియు సీసీ రోడ్లు, ఆడిటోరియం భవనానికి రిటైనింగ్ వాల్ మరియు టియుఎఫ్ఐడిసి నిధులతో వరదనీటి కాలువ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ఈ ప్రభుత్వంలోనే రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అమృత్ 2.0 పథకం ద్వారా తిరుమలగిరి పట్టణ ప్రజలకు నీరు సమృద్ధిగా అందుతుందన్నారు. అదేవిధంగా తిరుమలగిరి మున్సిపాలిటీకి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందు ఉంచేందుకు తన తన సాయ శక్తులకు మించి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నాయకులు కందుకూరి లక్ష్మయ్య, పేరాల వీరేష్, జుమ్మిలాల్, కుదురుపాక రాములు, పత్తేపురం సుధాకర్, కిష్ట నాయక్, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, మద్దిరాల మండల నాయకులు అవిలమల్లు, యెల్లు అశోక్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు , అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం పాట.. ఎక్సైజ్ శాఖకు రూ.3,81,730 ఆదాయం

నవతెలంగాణ-తుంగతుర్తి

వాహనాల వేలంపాట ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.3,81,730 ఆదాయం వచ్చినట్లు తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ ఎ.రజిత అన్నారు. తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వివిధ నేరాల్లో పట్టుకున్న 24 వాహనాలకు గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు.ఈ వేలంపాటలో 24 వాహనాలకు గాను 20 వాహనాలను వేలంపాటలో పలువురు దక్కించుకోగా,4 వాహనాలు మిగిలినట్లు తెలిపారు.వాహనాల వేలంపాటలో పాల్గొనేందుకు ధరావతు సొమ్ముతో పెద్ద ఎత్తున పాటదారులు తరలివచ్చారని,దీంతో వాహనాలను కైవసం చేసుకునేందుకు పాటదారులు పోటీపడ్డట్లు



తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నుండి సిఐ మల్లయ్య తుంగతుర్తి ఎక్సైజ్ ఎస్సైలు మూర్తి ,జయప్రకాష్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

32 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని బారాత్ గూడెం ఎస్సీ కాలనీలో గురువారం 32క్వింటాల పీడీఎస్ రేషన్ బియ్యం పట్టు కున్నట్లు ఎస్ఐ బి.ప్రవీణ్ కుమా ర్ తెలిపారు.గ్రామానికి చెందిన జి ల్లేపల్లి శీను ఇంటిలో 50 మూటల్లో సుమారు 20 క్వింటాల రేషన్ బియ్యం నిల్వ వుంచినట్లు తెలి పారు.అదే కాలనీలో కత్తి వీరయ్య ఇంటిలో కూడా 30మూటల్లో 12 క్వింటాల బియ్యం దొరికి నట్లు చె ప్పారు.నమ్మదగిన సమాచారం మేరకు వారి ఇంటిని సోదాలు చే యగా పిడిఎస్ బియ్యం లభించి నట్లు చెప్పారు.బియ్యాన్ని స్వాధీ నం చేసుకొని ఇద్దరి నేరస్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసిన ట్లు ఎస్ఐ చెప్పారు.

పదోన్నతిపై వెళుతున్న జడ్జికి సన్మానం

నవతెలంగాణ-కోదాడటౌన్



సబ్ జడ్జిగా పదోన్నతి పొందిన ఎన్ శ్యాంసుందర్‌ని న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ గురువారం సన్మానించారు. కోదాడ కోర్టులో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్గా పనిచేస్తూ గత కొద్ది రోజుల క్రితం సబ్జెక్టుగా ప్రమోషన్ పొందిన ఎన్ శ్యాంసుందర్‌ని కోదాడ న్యాయవాది కేఎల్ఎన్ ప్రసాద్ శాలువాతో పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. కేఎల్ఎన్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమోషన్లు లభించాలని కోరుకుంటున్నాను తెలిపారు కే ఎల్ ఎన్ ఎంట న్యాయవాదులు షేక్ నయీమ్ కొండ భీమయ్యగౌడ్. మోష తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయి



నవతెలంగాణ-నూతనకల్

సామాన్య శాస్త్ర ప్రయోగాలు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జ్ చింతరెడ్డి రామలింగారెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని ఎర్ర పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సువెన్ లైఫ్ సైన్సెస్ సహకారంతో అగస్త్య ఫౌండేషన్ వారి సైన్స్ ఆన్ వీల్స్ మొబైల్ సైన్స్ ల్యాబ్ లో 6 నుండి 10 వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులకు సంచార సైన్స్ ప్రయోగశాల ప్రయోగాలు విద్యార్థులను శాస్త్రీయ వైఖరులు ,శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతాయని ప్రయోగాలు నిర్వహించడం ద్వారా స్వయం అభ్యసనం చెంది విద్యార్థులు బాగా నేర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అయోధ్య,. శ్రీనివాస్, . శ్రీనివాసరెడ్డి, ఇక్బాల్ భాను, సైదులు, . ధనలక్ష్మి వెంకటేశ్వర్లు, అర్ పి లు వెంకటేశ్వర్లు స్వరూప పాల్గొన్నారు

కొనసాగుతున్న డయేరియా మెడికల్ క్యాంపు

నవ తెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో డయేరియా మెడికల్ క్యాంపు కొనసాగుతున్నదని డా సచిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చింతలపాలెం గ్రామంలో డయేరియా ప్రబలటంతో మెడికల్ క్యాంప్ నిర్వహించడంతో పాటు ఇంటింటికి సర్వే చేయడం జరిగినది అన్నారు. అనంతరం ఈ క్యాంపును ఎపిడెమీయాలజిస్ట్ డా సతీష్ పరిశీలించారు. గ్రామస్తుల అందరూ నీటిని శుద్ధి చేసుకొని తాగడము మంచిదని సూచించారు. ఎస్ఓ వీరయ్య, హెచ్ఈ శ్రీదేవి, హెచ్ఎస్ రాజ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్స్ బి రాములు పాల్గొన్నారు .

ప్రభుత్వ భూములను కాపాడేదెవరు?



- కబ్జా కోరల్లో రెండెకరాలు
- అగ్రిమెంట్లతో అమ్ముకుంటున్న వైనం
- ప్రభుత్వ భూమిని పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

చెరువులను కాపాడడానికి ప్రభుత్వం హైడ్రాను ప్రభుత్వం తీసుకొని వచ్చింది కానీ.. ప్రభుత్వ భూములను కాపాడడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో విలువైన ప్రభుత్వం భూములను కబ్జాలకు గురై అన్యాక్రాంతమువుతున్నాయి. వివరాల్లోకి వెళితే అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం ఆవాస గ్రామమైన అజ్మీరతండా గ్రామ శివారులో ఉన్న సర్వేనెంబర్ 50 గల రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేసి అగ్రిమెంట్ల రూపంలో మరొకరికి అమ్ముతూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. ఆ సర్వే నెంబర్‌లో కొంతమందికి గతంలో జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకోవడం వలన 20 గుంటల భూమి తహసీల్దార్ ఎండార్స్మెంట్ పత్రాన్ని కూడా ఇచ్చారు. దీంతో ఆ తండావాసులు ఆ ప్రభుత్వ భూమి వద్దకు వెళ్ళితే దానిలోకి రానీయకుండా సదరు కబ్జా చేసిన వ్యక్తి గొడవకు దిగడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కబ్జాకు దిగిన సదరు వ్యక్తి భూమిలో మరొక వ్యక్తికి అగ్రిమెంట్ ద్వారా రేకుల షెడ్డు వేసి అమ్ముతున్నాడు అని సమాచారం రావడంతో గురువారం తండాకు చెందిన కొంతమంది భూమి వద్దకు వచ్చి సదరు వ్యక్తిని నిలదీయడంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి ఇది ప్రభుత్వ భూమి అని తెలిపారు. ఇన్ని ఏండ్లు గడుస్తున్నా ఆ మండల రెవెన్యూ అధికారులు ఆ ప్రభుత్వ భూమిని గుర్తించడంలో విఫలమయ్యారు అని. అధికారులు ప్రభుత్వ భూములు ఆస్తులను కాపాడుకోకపోతే ఎలా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలి అని కోరుతున్నారు.

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించేది లేదు: ఆర్డీవో సూర్యనారాయణ

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించేది లేదు అని ఆర్డీఓ తెలిపారు. దీనిపై ఇంతవరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదు. కచ్చితంగా ప్రభుత్వ భూమిని కాపాడి సదరు వ్యక్తులపై చర్యలు తీసుకుంటాం.

చీడపీడల నుండి రైతుల పంట పొలాలను కాపాడాలి

నవతెలంగాణ-చిలుకూరు

చీడ పీడల నుండి రైతుల పంట పొలాలను కాపాడాలని వ్యవసాయ శాఖ డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో రైతుల పంట పొలాలను పరిశీలన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వర్ష భావ పరిస్థితుల వలన రైతుల పంట పొలాలకు చీడపీడల నుండి రక్షించాలంటే సుడి దోమ పండాకు కాటుక నివారణకు పంట పొలాన్ని ఎండబెట్టి ఎకరానికి వేప నూనె లీటర్ మరియు పై మెట్రోజైన్ 120 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి వరి పొట్ట కుళ్ళు నివారణకు ట్రై ప్రోక్లిస్ స్ట్రోబిన్ 80 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల తో కలిపి పిచికారి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రశేఖర్ కెవికె శాస్త్రవేత్తలు కిరణ్ మృత్తిక డి ఆదర్శ రైతులు బజ్జూరి ప్రభాకర్ రెడ్డి నాగేశ్వరావు శ్రీను వీరస్వామి మహేష్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 18, 2024 | www.navatelangana.com

సాయిబాబా దేవాలయం 40వ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



శ్రీ సాయిబాబా దేవాలయం 40 వ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో అయన ఘనంగా స్వాగతం పలికారు.శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పూర్వపు చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు చోల్లేటి సుధాకర్,బొట్ల పరమేశ్వర్, సముద్రాల సత్యం,చోల్లేటి ప్రకాష్, పడిగేలారాజు, హేమేందర్, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బండిరాజుల శంకర్‌కు మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మండలకేంద్రంలో శ్రీ రామకృష్ణ విద్యా లయం ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్ ను మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డా. ఎం.రాజ్‌నారాయణ్ తెలిపారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కౌన్సిల్ ఆధ్వర్యంలోని సెలెక్షన్ కమిటీ విద్యారంగంలో సేవ చేస్తున్న విద్యావేత్తలను ఎంపిక చేసి ఈ అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంలో అలుపెరుగని సేవలు అందిస్తున్న బండిరాజుల శంకర్ ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు.22 తేదీన మంగళవారం హైదరాబాద్ సారస్వత పరిషత్‌లో జరుగనున్న మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ప్రముఖు చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం జరుగుతుందని చెప్పారు.

అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వొద్దు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ప్రజలు నివాసం ఉంటున్న ప్రాంతంలో అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయడం కోసం అనుమతి ఇవ్వొద్దని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.ఈ విషయమై ఆ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ హనమంతుకె.జెండగేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేయదలచిన అంబుజా సిమెంట్ పరిశ్రమ వల్ల 500 మీటర్ల దూరంలో ఉన్న రైల్వే కాలనీ, క్రిస్టియన్ కాలనీ, పద్మశాలీ కాలనీలు ఉన్నాయని , కొమ్మాయిగూడెం, రామన్నపేట టౌన్, సిరిపురం, పెద్దకాపర్తి గ్రామాలు ఉన్నాయని, బోగారం, వెల్లంకి, వెలిమినేడు, నిధాన్ పల్లి ఇంద్రపాలనగరం, నిర్నెముల, దుబ్బాక, మునిపంపుల, ఇస్కిల్లా, జనంపల్లి గ్రామాలపై ఈ పరిశ్రమ ప్రభావం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల నుండి ముడిచమురు తీసుకువచ్చి గ్రైండింగ్ చేయడం వల్ల దాని ద్వారా వెలువడే దుమ్ము ధూళి రసాయన పదార్థాలు పత్తి, వరి మరియు వాణిజ్య పంటలకు నష్టం చేకూర్చే అవకాశాలు ఉన్నాయని , ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అదేవిధంగా భూమి, నీరు, గాలి, ధ్వని, కాలుష్యం అధికంగా పెరిగి ప్రజల ఆరోగ్యాలలో మార్పులు సంభవిస్తాయని అన్నారు. చేనేత పరిశ్రమకు పెట్టింది పేరుగా ఉన్న ఈ ప్రాంతం సిమెంట్ పరిశ్రమ వెదజల్లే కాలుష్యం వల్ల చేనేత వృత్తికి కూడా నష్టం జరిగే అవకాశం ఉందని, అనేకమంది చేనేత కార్మికులు రోడ్డున పడే పరిస్థితులు వస్తాయనారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతిని నిరాకరించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలను నామినేటెడ్ కాకుండా గ్రామసభల ద్వారా ఎంపిక చేసి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, ఇప్పటికే అనేక ప్రాంతాలలో జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం మార్కెట్ యార్డులకు చేరిందని ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన వేగవంతం చేయడం లేదన్నారు.మరికొన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు వేగవంతం చేయాలని, సన్న వరి ధాన్యానికి ఇచ్చే రూ.500 బోనస్‌ను దొడ్డువరి ధాన్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు,మాటూరు బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మాయకృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, నాయకులు పాల్గొన్నారు.



యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

నవతెలంగాణ-భువనగిరి



యువత చెడు వ్యసనాలకు, మత్తుపదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ప్రభుత్వ విప్‌ఆలేరు బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీని ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య,కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ ర్యాలీ కలెక్టరేట్ కార్యాలయం నుండి భువనగిరి కోటవరకు నిర్వహించారు.సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూపల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల వారి ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు.రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఉద్దేశంతో సీఎం కప్ ముఖ్య ఉద్దేశమన్నారు.గ్రామీణ స్థాయి నుండి మండల,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమేకాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు.విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలన్నారు.సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువమంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి, కె. ధనంజనేయులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా అధికారులు జైపాల్ రెడ్డి రమణి ఇతర అధికారులు ఉమెన్ అండ్ వెల్ఫేర్ అధికారులు హేమలత, నిఖిత, పుష్ప, భార్గవి, పర్వతారోహిని అన్వితరెడ్డి పాల్గొన్నారు.

సిమెంట్ కాలుష్యఫ్యాక్టరీతో ప్రజల ప్రాణాలకు ముప్పు తేవొద్దు

నవతెలంగాణ-రామన్నపేట

ఆదాని అంబుజా సిమెంట్ కాలుష్య ఫ్యాక్టరీకి రామన్నపేట మండల ప్రజానీకం సుముఖంగా లేరని, ఎట్టి పరిస్థితుల్లో ప్రజాభీష్టాన్ని కాదని ప్రభుత్వం ముందడుగు వేస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్ హెచ్చరించారు. గురువారం మండలకేంద్రంలో స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రామన్నపేటలో డ్రైపోర్టు, లాజీస్టిక్‌పార్కు ఏర్పాటు పేరుతో రైతులకు తప్పుడు సమాచారం ఇచ్చి, మోసగించి 360 ఎకరాలు సేకరించి, గుట్టుచప్పుడు కాకుండా ఇప్పుడు సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామనడం సమంజసం కాదన్నారు.సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు చుట్టుపక్కల గ్రామాల చెరువుల నీటిని తీసుకుంటామని సంస్థ తెలపడం విడ్డూరంగా ఉందన్నారు.ఓవైపు ధర్మారెడ్డి పల్లి కాలువ పూర్తిస్థాయిలో కంపెనీ సరిహద్దుల్లోకి వెళ్లిందని, రామన్నపేట దిగువ మండలాలైన చిట్యాల, నార్కట్‌పల్లి చెరువులకు ధర్మారెడ్డి పల్లి కాలువ నీరు పారడం ప్రశ్నార్థకంగా అవుతుందన్నారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుచేస్తే పాడిపంటలకు తీవ్రనష్టం జరిగి రైతులు నష్టపోతారని తెలిపారు.పశుగ్రాసందొరికే జాడ ఉండదని, మండలంలో వేలసంఖ్యలో వృత్తి దారులైన చేనేత పరిశ్రమకు తీవ్ర నష్టం జరుగనున్నదన్నారు.బోగస్ కంపెనీ పేరుతో భూములు సేకరించిన విషయంలో పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి సిమెంట్ పరిశ్రమకుఅనుమతులు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు.

పెండింగ్ కరువుభత్యం విడుదలు చేయాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు



పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మిరియాల దామోదర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను పదివేలకు పెంచి బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీలకు కూడా పదోన్నతులకు అవకాశం కల్పించాలని కోరారు.ప్రీప్రైమరీ తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే ప్రారంభించాలని కోరారు.సీఎం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నూతన పెన్షన్ విధానాన్ని(సీపీఎస్) రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ఓపీఎస్)ని కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.పీఆర్సీ కమిటీ రిపోర్టును తెప్పించుకొని సాధ్యమైనంత త్వరలో పీఆర్సీ ప్రకటించాలని కోరారు.జీవో 317 వలన ఉపాధ్యాయుల జీవితాలు అస్తవ్యస్తమైన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ జీవో బాధితుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జీపీఎఫ్, మెడికల్ బిల్స్, ప్రభుత్వ బీమా బిల్లులు , సరెండర్ లీవ్ బిల్లులు ఏడాదికాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఉద్యోగ విరమణ చేసిన వారి బెనిఫిట్స్ కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటిని విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు మెతుకుసైదులు, జిల్లా కార్యదర్శులు కే.శ్రీనివాస్, మండల బాధ్యులు జి.అంజనేయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట పట్టణకేంద్రానికి చెందిన మెరుగు శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి గురువారం జై శ్రీరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేలఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి రాజు,సంగం మధు, దాచేపల్లి శ్రీను, సంగం వేణు, కోయ మధు,భూక్యా గణేష్, పెంట రమేష్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

60వవార్షికోత్సవం సందర్భంగా భజన మండళ్లకు ఆహ్వానం

నవతెలంగాణ-రాజపేట

ఈనెల 20వ, తేదీన వేములవాడలో 12 గంటల నిర్విరామ భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గిన్నీస్ బుక్‌లో నమోదైన శ్రీ రామకృష్ణ భజన మండలి వ్యవస్థాపకులు వేల్పుల పెద్ది రాజయ్య తెలిపారు. గురువారం రాజాపేటలో ఆయనవిలేకర్లతోమాట్లాడారు.శ్రీ రామకృష్ణ భజన మండలి 60వ, వార్షికోత్సవం సందర్భంగా వేములవాడలోని ఆర్యవైశ్య నిత్యాన్న సత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని భజన మండలి వారు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. అంతకు ముందు పదివేల పాటలు రచించి, స్వయంగా రూపకల్పన చేసి పాడిన రాజయ్యను రాజపేట శ్రీ శివరామకృష్ణ భజనమండలి బృందం చేనేత శాలువాతో సత్కరించింది. రాజపేటకు రాజయ్యకు 50 ఏండ్ల కాలంపాటు ఉన్న బంధాన్ని గుర్తు చేశారు.

మంచినీటి సహాయకులకు రెండో రోజు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలో గ్రామ మంచి నీటి సహాయకులకు భువనగిరి ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో గురువారం రెండో రోజు ఎలక్ట్రికల్ పంప్సెట్ మరమ్మతు నిర్వహణ శిక్షణ ఇస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినకర్, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్ గుండురావు,సహాయక కార్యనిర్వాహక ఇంజనీర్‌పీఆర్‌రాకేశ్, ఫాల్కన్ కంపెనీ ప్రతినిధి ఫిరోజాన్,టీఓటీ బీరప్ప, భువనగిరి మండల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల కేంద్రానికి చెందిన మెరుగు ఆనందం కుమారుడు శ్రీను అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గురువారం వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రోప్రైటర్ నమిల కేదారిగౌడ్ రూ.5వేలను అంత్యక్రియల ఖర్చులకు సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఉప్పల రమేష్, హరిబాబు, మెకానిక్ నరేందర్, శ్రీశైలం, శ్రీను, డప్పు రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన లతీఫ్‌బీ మరణించగా, ఆమె కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తన సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

తహసీల్దార్ అంజిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నేమిలే అంజిరెడ్డిని గురువారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గాదెపాక నాగరాజు, సింగిల్ విండో డైరెక్టర్ బీస కృష్ణంరాజు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. కార్యాలయం వద్ద శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సలీమ్, శ్రీకాంత్‌నాయక్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కబడ్డీ క్రీడోత్సవాలు ఈనెల 19 తేదీన మండల కేంద్రంలో శనివారం ఉదయం 9:30 గంటలకు జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో నిర్వహించనున్నట్లు క్రీడల కార్యనిర్వహణ అధికారి పూల నాగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో భోజన వసతి, విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.ఇందులో పాల్గొని జట్లు ఎంట్రీ ఫామ్స్‌తో ఉదయం 9 గంటలకు క్రీడామైదానంలో అందచేయాలని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాలలా క్రీడల సమైక్య కార్యదర్శి బెజ్జం బాలకిషన్ తెలిపారు.మరిన్ని వివరాల కోసం కార్య నిర్వాహక కార్యదర్శి పూల నాగయ్య 9848387964.ను సంప్రదించాలని కోరారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులోని శ్రీ కంఠమహేశ్వరస్వామి దేవస్థానం చుట్టూ సీసీరోడ్డు నిర్మాణపనులకు గురువారం మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో చైర్మెన్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ మాజీ చైర్మెన్ బొబ్బిళ్ల మురళి, గౌడ సంఘం నాయకులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ఎంఎస్.గౌడ్, ఉష్కాగుల రమేశ్, ఉడుగు మల్లేశ్, చెవగోని వెంకటేశ్, తొర్పునూరి మల్లేశ్, బాబు, శ్రీనివాస్, ఇస్తారి, రమేశ్, వర్కాలపాండుగౌడ్, రవి, మారుపాకసైదులు, భావండ్లపల్లి స్వామి, బత్తుల లత, రాజపేట అశోక్ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళనకు పార్టీలకతీతంగా సహకరించాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళనకు పార్టీలకు అతీతంగా సహకరించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు గురువారం మండలకేంద్రంలోని వలిగొండ అక్కాచెల్లెళ్ల చెరువులో ఉచిత చేపపిల్లలను చెరువులో వదిలారు.ఈ సందర్భంగా స్థానిక శివగణేష్ ఫంక్షన్‌హాల్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వం నాసిరకం చేపపిల్లలు,గొర్రెల పంపిణీలో అవినీతి పాల్పడిందని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం నాణ్యమైన చేపపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు.భవిష్యత్‌లో ఈ చేప పిల్లల ఫలితాలను మత్స్య కార్మిక సంఘాలు లాభాలు పొందుతాయని తెలిపారు. చేప పిల్లలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార అధికారులు డీడీ లక్ష్మీనారాయణ ఎఫ్‌డీఓ రాజారాం, సంఘం జిల్లా అధ్యక్షులు సంజీవ,పట్టణ సంఘం అధ్యక్షులు సోమనబోయిన సతీష్,సింగిల్ విండో డైరెక్టర్ కుంభం విద్యాసాగర్ రెడ్డి, మత్స్య పారిశ్రామిక సహకారసంఘం నాయకులు బోలరామచంద్రయ్య, కూర నర్సింహ, కనకపోయినఅంజయ్య, తుంగభట్లఆనంద్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ విద్యార్థిని కొట్టిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని సిద్దార్థ ఐటీఐలో డీజిల్ మెకానిక్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి పొన్నెబోయిన శివకుమార్ (17)ను, సిద్దార్థ ఐటీఐ ప్రిన్సిపాల్ విచక్షణారహితంగా కొట్టడం దారుణమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఐటీఐలో బాధిత విద్యార్థి శివకుమార్‌ను ఆయన పరామర్శించారు.అనంతరం మాట్లాడుతూ మైనర్ విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అరాచకాలు, ఆగడాలు ఎక్కువయ్యా యన్నారు. బూతు మాటలతో తిడుతూ విద్యార్థులను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నాడని ఆరోపించారు. ఐటీఐ విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉంటే డబ్బులు వసూలు చేయడం , వార్షిక పరీక్షలు రాయడానికి డబ్బులు, చివరకు పాసైన తరువాత సర్టిఫికెట్లు తీసుకోవడానికి కూడా డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. మూడు మాసాల కింద ఐటీఐలో చేరిన విద్యార్థి పదవ తరగతి మెమో తేవాలని చెప్పినా తేలేదనే కోపంతో ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల, తల్లిదండ్రుల పట్ల విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అతన్ని బాలల హక్కుల చట్టంప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.

మా మానాన్న మమ్మల్ని బతకనివ్వాలని వినతి



నవతెలంగాణ-రామన్నపేట

మా మానాన్న మమ్మల్ని బతకనీయండయ్యా.. మా ప్రాంతంలో సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టి మా ప్రజల ఆరోగ్యాలకు ప్రమాదం తెచ్చిపెట్టకండయ్య అంటూ రామన్నపేట మండలకేంద్రానికి చెందిన ముస్లిం మైనార్టీలు ముక్తకంఠంతో నినాదిస్తూ గురువారం మండలకేంద్రంలో నిర్మించనున్న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబుజా సిమెంట్ కంపెనీకి ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు.మన తరాలు, మన భవిష్యత్తు తరాలు బాగుండాలంటే ఆదాని గ్రూప్ నిర్మించతల పెట్టిన అంబుజా సిమెంట్ కాలుష్య పరిశ్రమను ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈనెల 23 న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు ఇంటిల్లిపాదిగా తరలిరావాలి వచ్చి ఫ్యాక్టరీ వద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఎండి రేహాన్, ఎండి జమీరుద్దీన్ మిర్జా ఫజల్‌బేగ్, ఎండి అక్రమ్, మీర్జా బషీర్‌బేగ్, ఎండినాసర్, ఎంఏ వాహెద్, మన్సూర్‌అలీ, ఎస్.కెచాంద్, జానీ, మహబూబ్ అలీ, షబ్బీర్, ఎండి అన్వర్, ఎండి ఫెరోజ్, అస్లం బేగ్, ఎండి రహీం, ఎండి.తాహేర్, మీర్జాఇనాయత్ బేగ్, మజీద్ బేగ్, అంజద్, ఆరిఫ్ , అబ్దుల్‌మాలిక్, నౌషీర్, అజీమ్, కరీం, అజర్, మన్నాన్, సోహెల్, రిజ్వాన్, బాసిత్, అబ్దుల్ రహమాన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ కోరారు.గురువారం పట్టణంలోని ఆ పార్టీ రంగనాయక వీధి ఐదవ శాఖ మహాసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ 20ఏండ్లుగా పేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.వైట్‌కార్డు లేని కారణంగా పేదరికంలో ఉన్నప్పటికీ వైద్య ఖర్చులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హత పొందలేకపోతున్నారని వివరించారు.30ఏండ్లుగా ఆలేరు పట్టణంలో నివాసం ఉండి,వివాహాలు చేసుకొని కొత్త కుటుంబాలు వేరుపడి అద్దె ఇండ్లలో ఉంటున్నారని తెలిపారు.వారికి ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం భూమిని కేటాయించాలని కోరారు. అందుబాటులో ఉన్న చోట కొనుగోలు చేసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రంగనాయక వీధి వార్డు శాఖ ఎన్నిక

మహాసభలో రంగనాయక వీధి వార్డు సీపీఐ(ఎం) శాఖ ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శిగా భువనగిరి గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఘనగాని మల్లేశం,భువనగిరి గణేష్,కొరుటూరి ఉపేందర్, ఘనగాని రాజు,ఎండి అమీర్, బాలరాజు ,మాదనినవీన్ తదితరులు పాల్గొన్నారు.

జైళ్లలో కులవివక్షను అంతమొందించేందుకు చర్యలు చేపట్టాలి

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



అక్టోబర్ 3న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలులో భాగంగా జైళ్లలో కులవివక్షను అంతమొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పు, ప్రస్తుతం సమాజంలో కుల వివక్ష , అసహ్యాకరమైన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలకు ఊపిరినిచ్చే విధంగా ఉందని సుప్రీం కోర్టు పేర్కొందన్నారు.గౌరవంగా జీవించే హక్కు ఖైదులో ఉన్నవారికి వర్తిస్తుందని కోర్టు ప్రకటించిందన్నారు.వివిధ జైలు పుస్తకాలు, జైళ్ల చట్టాలలో కుల పక్షపాతం, విభజనను అనుమతించే నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమైనవని అత్యున్నత న్యాయస్థానం గుర్తించిందన్నారు. కులవివక్ష, అంటరానితనం భావనల ఆధారంగా ఖైదీలకు పని కేటాయింపులు, గృహఏర్పాట్లు, ఆహార తయారీకి సంబంధించిన నిబంధనల ఉనికిని ఎత్తిచూపుతూ, వాటన్నింటిని జైలు మాన్యువల్ల నుండి తొలగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిందన్నారు.ఈ ఆదేశాలు జారీ చేసి రెండు వారాలు కావస్తున్నప్పటికీ ఈ అంశంపై చర్యలు చేపడుతున్నట్లు ప్రభుత్వాల వైపు నుంచి ఎటువంటి సంకేతాలు వెలువడలేదు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు కుక్కదువ్వ సోమయ్య, పాల్వంచజగతయ్య, తడకమోహన్, సహాయకార్యదర్శులు సీసా శ్రీనివాస్, బోల్లపల్లికుమార్, చింతల రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి బొడ్డుకిషన్, ఎండి నేహాల్ పాల్గొన్నారు.

అమృతంలా సురా పానకం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అమృతంలా సురా పానకం(కల్లు) ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం గీత కార్మికుల రక్షణ కొరకు, కాటమయ్య రక్షణకవచం, కిట్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గౌడన్నలు తీసుకువచ్చిన సురా పానకాన్ని వొంపగా తాటాకులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటికల్లు ,ఈత కళ్ళు, నిరా అమృతంలా ఉందన్నారు. ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెప్పారు. మరింత తాగొచ్చు గాని, తనిఖీ బాధ్యతలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి,ఎక్సైజ్ పోలీసులు, గౌడన్నలు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట



ఈ నెల 25, 26వలలో హైదరాబాద్ నగరంలో నిర్వహించే వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ)రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్‌ను మండలకేంద్రంలో గురువారం ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వనంఉపేందర్ మాట్లాడుతూ ఈ మహాసభలకు రాష్ట్ర మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి డి సీతక్క,టీపీసీసీ రాష్ట్ర చైర్మెన్ ముత్తినేని వీరయ్య హాజరవుతున్నారని తెలిపారు. వికలాంగులకు బస్సు సౌకర్యం కల్పించాలని, వికలాంగులకు ఉపాధి అవకాశాలలో బ్యాంకు ద్వారా ఎలాంటి షరతుల్లేకుండా రూ.10లక్షల రూపాయల రుణం ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలో వికలాంగుల సమస్యలను చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేశం, మండల అధ్యక్షులు బల్గూరి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి గిరికల లింగస్వామి, ఉపాధ్యక్షులు నూతి నర్సింహ, పరుశరామ్, పున్న శ్రీధర్, పుట్టల ఉదయ్, ఏటెల్లి నిస్సి, తేజ, కే వెంకటేశం, చంద్రమౌళి, మోటి బీరప్ప, ఇరమళ్ళ ముత్తయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సబ్ కోర్టును ఏర్పాటుచేయాలి

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో జ్యుడిషియరీలో సబ్ కోర్టును ఏర్పాటుచేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్‌చేశారు. గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కోర్టు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట సబ్‌కోర్టులో చౌటుప్పల్ జ్యుడిషియరీని కలుపుతూ వెలువడిన జీఓ 78 నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు. ఎక్కువ కేసులు ఉన్న చౌటుప్పల్ జ్యుడిషియరీలో సబ్ కోర్టు ఏర్పాటుచేయాలని తెలిపారు.నాలుగు నెలల నుండి డిస్ట్రిక్టు కోర్టు నుండి మొదలుకొని హైకోర్టు ఛీఫ్ జస్టిస్ వరకు అందరికి వినతిపత్రాలు ఇచ్చినట్టు తెలిపారు.రామన్నపేటలో ఏర్పాటుచేయడం వల్ల చౌటుప్పల్, నారాయణపురం, పోచంపల్లి మండలాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.అధికారులు వెంటనే స్పందించి చౌటుప్పల్ జ్యురిడిక్షన్‌ను రామన్నపేట సబ్ కోర్టు నుండి తొలగించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయకార్యదర్శి జెల్ల రమేశ్, న్యాయవాదులు బాల్యం వెంకటాచలపతి, భిక్షమయ్య, గంగదేవి రవీందర్, రాధాకృష్ణ, కానుగు వెంకటయ్య, అల్లి స్వాతి, పాల పరమేశ్, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, జంగయ్య, రాఘవేంద్ర, బడుగు శ్రీకాంత్, మేడిసత్యనారాయణ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శుక్రవారం | అక్టోబర్ 18, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-మాడుగులపల్లి

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు కార్యక్రమాన్ని గురువారం పీఆర్టీయూటీఎస్ మాడుగులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాములపహాడ్‌లో ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో పీఆర్టీయూటీఎస్ పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరింది. నవంబర్ 6 వరకు అర్హులైన ప్రతి ఒక్క ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాములపహాడ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుబెల్లి వేణుగోపాల్ రెడ్డి, ప్రాథమిక సభ్యులు ఉమ్మడి కోటిరెడ్డి, సతీష్, సోమని, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా షోయాబుల్లాఖాన్ జయంతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు షోయాబుల్లాఖాన్ 104వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వం పై సమరం సాగించి, ప్రజల ఆకాంక్షలు ప్రతి ఫలించే విధంగా వార్తలు రాసి, ప్రజలకు ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించి ఆనాటి నిరంకుశ నిజాం సైన్యమైనటువంటి రజాకారులపై తన పెన్ను ద్వారా అక్షర తూటాలు వారి గుండెల్లోకి బుల్లెట్‌లా దూసుకుపోయేలాగా చేసిన అక్షర యోధుడు, జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం షోయాబుల్లాఖాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై .దామోదర్ రెడ్డి,పి.జగదీశ్వర్ రెడ్డి,టి.శ్రీనివాసరెడ్డి, డి.జలరాం, ఎన్.చంద్రకళ,డి.రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పనుల పర్యవేక్షణ

- రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా బొట్టు గూడ పాఠశాల నిర్మాణం
- పూర్తి స్థాయిడిజిటల్ తరగతులతో పాటు, ఏసి సౌకర్యం
- ప్రత్యేక తరగతులు స్పోకెన్ ఇంగ్లీష్ సౌకర్యాలు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నల్గొండ జిల్లాకేంద్రంలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాలను రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు లేనివిధంగా తీర్చి దిద్దనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.గురువారం ఆయన బొట్టుగూడ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నిర్మిస్తున్న ఈ పాఠశాల నిర్మాణ పనులకు ఇటీవలే మంత్రి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటివరకే పాఠశాల బేస్మెంట్ పిల్లర్ పనులు పూర్తి కాగా, మంత్రి ఆ పనులను పర్యవేక్షించడమే కాకుండా, కాంట్రాక్టర్, పాఠశాల హెడ్ మాస్టర్ కు పలు సూచనలు చేశారు. బొట్టు గూడ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్థాయికి మించి నిర్మాణం చేపట్టాలని, అన్ని తరగతి గదులలో డిజిటల్ టీవీల ఏర్పాటు, ప్రత్యేకించి 9, 10 తరగతులకు ప్రత్యేక డిజిటల్ తరగతులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా పాఠశాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అన్ని తరగతుల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తో పాటు, స్పోర్ట్స్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకించి అదనపు తరగతులను నిర్వహిస్తామని, పాఠశాలలో అన్ని గదులలో ఏసీతో పాటు, విద్యార్థులకు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, పార్కింగ్, అలాగే అధునాతన టైల్స్, ఫ్లోరింగ్ ,ఎలక్ట్రికల్ లైటింగ్ వంటి పనులలో ఎలాంటి నాణ్యత లోపించకుండా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో అవసరమైతే మరో అంతస్తు నిర్మించేందుకు అవకాశం ఉండేలా నిర్మాణం ఉండాలని అన్నారు. పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ సమావేశంలో నల్గొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి



రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందులు సామేలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు 500 రూపాయలు చెల్లిస్తుందని రైతులు పండించిన ధాన్యాన్ని దళారీలకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆన్లైన్ వివరాల నమోదు చేయాలన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలను సాకుగా తీసుకొని రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు రాందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, అని రెడ్డి రాజేందర్ రెడ్డి, ఇ దుర్తి వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షులు మోరపాక సత్యం, జిల్లా డిఆర్డిఏ అడిషనల్ అధికారి సురేష్, తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో పవన్ కుమార్, బి పియం ఆంజనేయులు ఏపిఎం మల్లేష్ రైతులు పలువురు నాయకులు పాల్గొన్నారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయింది

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అవ్వారు రామేశ్వరి, బట్టుపల్లి అనురాధ విమర్శించారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం మున్సిపల్ రెండో మహాసభ దొడ్డ ఆండాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడారు.నిత్యం మహిళలు, చిన్న పిల్లలపై దాడులు, దౌర్జన్యాలు, అత్యాచారాలు, హత్యలు అనేకంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న రోజుల్లో మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలను చైతన్యపర్చుతూ పోరాటాలు చేసేందుకు సిద్ధం చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా చింతకింది శారద, కార్యదర్శిగా ఎమ్‌డి.రేష్మ, అర్షియాబేగం, కె.హేమలత, భారతమ్మ, భాగ్యలక్ష్మీ, చింతల రజిత, లలిత ఉన్నారు.



ఇందిరమ్మ అభివృద్ధి కమిటీలను రాజకీయాలకతీతంగా ఏర్పాటుచేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ అభివృద్ధి కమిటీలను రాజకీయాలకతీతంగా ఏర్పాటుచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహఅధికారులను కోరారు.గురువారం మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిగూడెంలోని 1వ వార్డులో ఆ పార్టీ రెండో మహాసభ తొర్పునూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేయాలని సూచించారు. రాజకీయాలకతీతంగా కమిటీలు వేసి అభివృద్ధికి సహకరించే విధంగా అధికారులు చూడాలని కోరారు.అనంతరం శాఖ నూతన కార్యదర్శిగా ఉష్కాగుల శ్రీనివాస్, సహాయకార్యదర్శిగా ముప్పిడి లింగస్వామిని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ముప్పిడి కిష్టయ్య, తొర్పునూరి సైదులు, ఊదరినర్సింహ, తొర్పునూరి మల్లేశ్,బాలకృష్ణ, శ్రీకాంత్, సుర్కంటినర్సిరెడ్డి, ముప్పిడి కుమార్ పాల్గొన్నారు.



పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రతా స్కీమ్

- భద్రతా ప్రమాద బీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట

భద్రత స్కీమ్ ద్వారా పోలీసు కుటుంబాలకు బాసట కల్పిస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ సైదులు మృతి చెందగా గురువారం స్థానిక కార్యాలయంలో కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా రూ.8 లక్షల చెక్కును వారికి ఆయన అందజేసి మాట్లాడారు. సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. జిల్లా హోంగార్డు విభాగంలో పని చేస్తున్న శ్రీనివాస్, గౌస్ పాషా, సక్రు నాయక్‌లు ఇటీవల మరణించడంతో వీరి కుటుంబ సభ్యులకు హోంగార్డు కుటుంబాల సంక్షేమంలో భాగంగా ఆర్థిక చేయూతగా ఎస్పి నగదు చెక్కులు అందించారు. మరణించిన హోంగార్డ్ కుటుంబాల సంక్షేమంలో భాగంగా హోమ్ గార్డ్ సంక్షేమ నిధి నుండి ఆర్థిక చేయూత ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఏ.ఆర్ డిఎస్పీ నరసింహ చారి,ఏ.ఓ మంజు భార్గవి, పోలీసు సమంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్,ఆర్ఐ నారాయణ రాజు,ఆర్ఐ నరసింహ,ఆర్.యస్ఐ అశోక్ పాల్గొన్నారు.

విజయ కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాడుగులపల్లి



వంకుడోతు విజయ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటామని మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.మాడ్గులపల్లి మండలం సీత్యాతండాకు చెందిన వంకుడోతుశ్రీను సతీమణి వంకుడోతు విజయ రెండేండ్లుగా కేన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,కాంగ్రెస్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్‌తో కలిసి గురువారం విజయ మృతదేహన్ని సందర్శించారు.మృత దేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు అవసరమైన ఆర్థికసాయం అందజేశారు.యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం పురుషోత్తంరెడ్డి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య,తోపుచర్ల గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు వంకుడోతు యాదగిరి, ముకుంద,రమావత్ సైదా,అశోక్, వల్లపుదాసు అశోక్, పాస్టర్ వేముల రాము, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడి ఇండ్ల స్థలాలు సాధించుకుందాం



నవతెలంగాణ-గుండాల

మరిపడిగ గ్రామంలోని పేదలంతా ఐక్యంగా పోరాడి ఇండ్ల స్థలాలు సాధించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు.గురువారం మరిపడిగ సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం అనంతుల పెద్ద రామయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్ల స్థలాలను వెంటనే లే అవుట్ చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరిపడిగ గ్రామ రెవిన్యూ శివారు 61,62,63,64 సర్వే నెంబర్లలోని ఐదెకరాల భూమిని సుమారు 32 ఏండ్ల కింద అప్పటి ఉమ్మడిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో ఇండ్ల స్థలాల కోసం జాలిగామ రంగనాయకమ్మ వద్ద కొనుగోలు చేసి సుమారు 120 మందికి పైగా పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేసి లేఅవుట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎవరికి వారు ఇష్టారాజ్యంగా అక్రమ కబ్జాలు,నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు.స్థానిక ప్రజలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పలుమార్లు ఎమ్మెల్యేలకు,కలెక్టర్లకు,తహాసీల్దార్లకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,అనంతుల అంజయ్యయండి ఖాసింపాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి



నవతెలంగాణ -పెద్దవూర

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మండల ప్రత్యేక అధికారి రాజకుమార్ అన్నారు. గురువారం మండలంలోని పోతునూరు, పెద్దవూర గ్రామాల్లో గ్రామ పంచాయతీలను పంచాయతీ కార్యదర్శులతో కలిసి సందర్శించారు. పారిశుధ్య పనులను,సెగ్రిగేషన్ షెడ్లు, ప్రాథమిక సబ్ సెంటర్లను, పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాలను, పరిశీలించారు. కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించారు. మురుగు కాలువలను శుభ్రం చేయాలని, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ చెత్త సేకరించాలని సూచించారు. నర్సరీలో బ్యాగు ఫిల్లింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమా దేవీ, ప్రధానోపాధ్యాయులు వెంకట్రాంనాయక్, ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు విజయ్ కుమార్ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ శైలేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య ఉన్నారు.

మిత్రులకు పదోన్నతులు రావడం ప్రశంసనీయం

- సాయి మందిరం చైర్మన్ నల్లపాటి నరసింహారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



మిత్రులకు పదోన్నతులు రావడం ప్రశంసనీయమని సాయి మందిరం చైర్మెన్ నల్లపాటి నరసింహారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని సాయిబాబా మందిరంలో 1980-81 పదవ తరగతి స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదోన్నతులు పొందిన కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పని చేస్తున్న పులి వెంకటేశ్వర్లుకు ఎస్సైగా ప్రమోషన్ రావడం, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్ రావు రెండోసారి ఎన్నిక కావడం, మునగాల ఎంఈఓగా పిడతల వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు వారికి ఘన సన్మానం నిర్వహించారు. వీరందరూ వారి పదవ తరగతి చిన్ననాటి స్నేహితులుగా తెలిపారు. అనంతరం దాతలు తొండపు రాంబాబు, కుమారుడు హర్షవర్ధన్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, అల్సగాని శరబయ్య, ముంద్ర రమేష్, ముంద్ర శ్రీను, సుబ్బారావు,కనగాల నారాయణ, జూలూరి శ్రీనివాస్, మురళి, సత్తిబాబు, కొల్లి ప్రమీల, పూర్ణయ్య, కోదాటి మాధవరావు, బాలాజీ దాస్, కృష్ణమూర్తి, బాలాజీ, ఆదినారాయణ, ముంద్ర రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌తో విద్యార్థులకు బంగారు భవిష్యత్

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అడ్వాన్స్ టెక్నాలజీ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఎంతో గానో ఉపయోగపడుతుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాల (ఐటీఐ) అడ్వాన్సుడ్ టెక్నాలజీ బాధ్యులు బి.హరికృష్ణ గురువారం ఎమ్మెల్యే, బీర్ల ఐలయ్యను క్యాంపు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్సుడ్ టెక్నాలజీ ఏర్పాటు కృషి చేసినందుకు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసినకలెక్టర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ హనుమంతు కె.జెండగే గురువారం.ఆకస్మిక తనిఖీ చేశారు.ఓపీ సేవలను ఆన్లైన్ రిజిస్టర్లు అక్టోబర్ నెలలో ఇప్పటివరకు ఎన్ని ఓపీ వచ్చాయి అడిగి తెలుసుకున్నారు.ఫార్మసీ రిజిస్టర్లను మందులు అందుబాటులో ఉన్నాయని మందులు ఎంత మేరకు స్టాక్ ఉన్నాయని, అవసరం ఉన్న మందులను వెంటనే తెప్పించి మందులు అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులకు సూచించారు.ఆరోగ్యకేంద్రానికి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని, వర్షాకాలం నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రభావకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏ టెస్టులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. నార్మల్ డెలివరీ ఎన్ని జరుగుతున్నాయని నార్మల్‌డెలివర్లను పెంచాలన్నారు.ఆస్పత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.సీజన్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పర్యవేక్షించి అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు, మందుల నిల్వను సరి చూశారు.ఎక్స్పైరీ డేట్లను కూడా తనిఖీ చేశారు.ఆరోగ్యకేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని కోరారు.ఆస్పత్రి నిర్వహణ రికార్డులపై సంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆరోగ్య వైద్య అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర నేటితరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు. వాల్మీకి రచించిన రామాయణంలో మనిషి నడవడి, మంచి చెడుల గురించి ఆనాడే తెలియజేసిన వాల్మీకి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరిగేటప్పుడు వారి యొక్క జీవిత చరిత్రలను అందరికీ తెలిసే విధంగా కరపత్రాలు ముద్రించి అందరికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,డి ఆర్ డి ఓ అప్పారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్ శ్రీనివాస్ ,వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షులు చలమల్ల నరసింహ, దాసరి వెంకన్న యాదవ్, కీర్తి వెంకటేశ్వర్లు, బైరు వెంకటకృష్ణ ,జక్కుల రామచంద్ర యాదవ్, తన్నీరు వాసుదేవ్ పాల్గొన్నారు.

రానున్నవన్ని కార్మిక,కర్షక పోరాటాలే



- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి

నవతెలంగాణ-మేళ్లచెరువు

రానున్నకాలంలో దేశంలో కార్మిక, కర్షక పోరాటాలే ఉంటాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రామాపురంలో పార్టీ మూడవ శాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. మూడోసారి ప్రధానమంత్రిగా ఆయన మోడీ రైతుల, కార్మికుల యెడల అనేక వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్నారని, రైతులకు సంబంధించి మద్దతు ధర చట్టం చేయాలను కోరుతున్న నేటికీ అమలు చేయలేదన్నారు. ఒకే ఎన్నిక అనే విధానం రాష్ట్రాల హక్కులను కలరాయడమే అన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను సీపీఐ(ఎం) ఎల్లప్పుడు ఖండిస్తుందన్నారు. ఈ మహాసభలో పార్టీ మండల కార్యదర్శి వట్టేపు సైదులు, హుజూర్నగర్ మండల కార్యదర్శి పి హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, సీపీఐ(ఎం) హుజూర్నగర్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి. ఎస్ ప్రకాష్. శీను. లక్ష్మయ్య. ఎల్లేష్ రావు, జానీ భాష పాల్గొన్నారు.

ధరలను అదుపుచేయడంలో కేంద్రం విఫలం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



దేశవ్యాప్తంగా పెరుగు తున్న నిత్యావసర సరుకుల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. అధిక ధరలను అదుపు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ అమిన్ సింగ్ కు వినతి పత్రం అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరగడంతో పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయన్నారు. రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు నిత్యవసర సరుకుల ధరలు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ సిపిఎం మండల నాయకులు పాల్వాయి కవిత, బ్రహ్మం,బొబ్బిలి మీనయ్య, పెరుమాళ్ళ మోష, తాటిపాముల ధనమ్మకన్నె వీరన్న,ఉబ్బని వీరయ్య, వెంపటి మల్లయ్య,ఎల్లయ్య వీరయ్య,రాజారాం పాల్గొన్నారు.

ఓటరు నమోదు ఫారంల పంపిణీ

నేరేడుచర్ల:టీఎస్‌యూటీఎఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మార్చి 2025లో జరగబోయే వరంగల్ - నల్లగొండ- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ నమోదు ఫారం (ఫారం 19)లను మండలంలోని పెంచికల్ దిన్న ప్రభుత్వ పాఠశాలలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని విద్యాసంస్థల్లో ఫారం 19 పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శ్రీనయ్య, బి. అక్కయ్య బాబు సీనియర్ నాయకులు నెమ్మది వెంకటేశ్వర్లు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, కే పరశురాం, ఎస్ నరసింహ రావు, కె వెంకటేశ్వరరావు, వై కృష్ణయ్య, ఎండి రషీద్ ఖాన్, పి వీరబాబు, వై జానయ్య, ఎం యాదగిరి, ఏ అన్నపూర్ణ, హసరన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

బుధవారం | అక్టోబర్ 16 , 2024 | www.navatelangana.com

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని లింగాల గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను మండల పశు వైద్యాధికారి వెంకన్న ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వల్ల పశువులకు వివిధ రకాల వ్యాధులు సంభవిస్తాయని వాటి నివారణ కోసం 4 నెలలు దాటిన ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. పశువులతో పాటు పెంపుడు జంతువులకు కూడా టీకాలు వేయిస్తే వాటి నుండి మనుషులకు రుగ్మతలు రాకుండా ఉండేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా పశువులకు నట్టల మందులను యజమానులకు అందచేశారు. గ్రామంలోని 25 తెల్ల పశువులకు 340 గేదేలకు టీకాలు వేయటం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గోపాలమిత్రలు మహబూబ్ అలీ, నగేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యాధికారులు అప్రమత్తంగా ఉండండి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



పశువులకు సీజన్‌లో విజృంభిస్తున్న వ్యాధుల పట్ల రైతులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత పశు వైద్యాధికారులపై ఉందని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు గురువారం మండలంలోని మంగళపల్లి గ్రామంలో గాలికుంటు టీకాల నివారణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు జే.రాంరెడ్డి, బి.రవికుమార్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్. కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ జమీరుద్దీన్, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, స్థలాలు, రేషన్ కార్డులివ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-తుర్కపల్లి

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలందరికీ అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు, స్థలాలు, రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక జేఎం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆ పార్టీ ఎనిమిదవ మండలమహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, స్థలాలు ,రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దగ్గరికి వస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో కనీసం ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అనేకమంది పేదలు రేషన్ కార్డు లేక బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్‌లు పేదలకు పంచక ఒకే ఇంటిలో రెండుకుటుంబాలు నివాసముంటూ ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం నామినేటెడ్ కమిటీలను ప్రోత్సహిస్తూ గ్రామాలలో అర్హులకు కాకుండా నామినేటెడ్ కమిటీల ద్వారా ఎంపిక చేసే ఆలోచన సరికాదన్నారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం మాట్లాడుతూ తుర్కపల్లి



మండలవ్యాప్తంగా అనేకమంది పేద ప్రజలు ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి దశలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సీపీఐ(ఎం) మండల నాయకులు లింగయ్య, నర్సింహ, మాతయ్య, వెంకటేష్, కలమ్మ, నాగులు, దుర్గయ్య వెంకటేష్, నాగరాజు, పోచయ్య, కనకయ్య, స్వామి, రాజు, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలి

- రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలి
- బడ్జెట్‌కు ఇబ్బంది లేదు
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయప్రతినిధి

వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణ పై గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల కింద భూ సేకరణకు గుర్తించిన భూమి, ముందుగా అత్యవసరంగా అవసరమయ్యే భూమి జాబితాతయారు చేసుకుని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ భూములు, పట్టాభూములు, ఫారెస్ట్ భూముల విషయంలో ఆర్డీవో, తహసీల్దార్, డీఎస్ఓలు సమన్వయ సమావేశం నిర్వహించుకుని ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్టయితే పరిష్కరించాలని కోరారు. భూసేకరణ బడ్జెట్‌కు ఇబ్బంది లేదని తెలిపారు. అన్ని ఎత్తిపోతల పథకాల కింద భూసేకరణ పీవీ స్థాయిలో ఉన్న వాటన్నిటికీ వారం రోజుల్లో అవార్డు పాస్ చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పట్టా భూములు, జనరల్ అవార్డులకు సంబంధించి రైతుల సమ్మతితో అవార్డులు పాస్ చేయాలని సూచించారు. ఇకపై ప్రతి వారం క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. నెల్లికల్, నక్కలగండి తదితర ఎత్తిపోతల పథకాల కింద ఫారెస్ట్ భూములకు సంబంధించి ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ముందుకు వెళతామని డీఎఫ్ఓ రాజశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీఎఫ్ఓ రాజశేఖర్, ఆర్డీవోలు శ్రీరాములు, సుబ్రమణ్యం, శ్రీదేవి, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ సత్యనారాయణ సస్పెండ్-సీఐ ధనుంజయ్యకు చార్జ్ మెమో

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

గుర్రంపోడు పోలీస్‌స్టేషన్ పరిధిలో ముల్కలపల్లి గ్రామంలో మహిళా మృతికి సంబంధించిన కేసులో కానిస్టేబుల్ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ గురువారం ఎస్పీ శరత్ చంద్రపవార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్పీ నివేదిక ప్రకారం మల్టీజోన్-2 ఐజీపీసత్యనారాయణ సీఐధనుంజయ్యకు చార్జ్‌మెమో జారీ చేశారు.

కోదాడను అగ్రగామిగా తీర్చిదిద్దడమే ఉత్తమ్ లక్ష్యం

నవతెలంగాణ కోదాడరూరల్

కోదాడను అగ్రగామిగా తీర్చిదిద్దడమే ఉత్తమ్ దంపతుల లక్ష్యమని తెలంగాణ ఉద్యమకారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాయపూడి వెంకట్ నారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి చేయకుండా అడ్డగోలుగా అక్రమంగా సంపాదించారని దుయ్యబట్టారు. పద్మావతి రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు ఎక్కడ అభివృద్ధి ఆగలేదని వారు గుర్తు చేశారు. రాజకీయాలకు తావు లేకుండా విమర్శలకు పోకుండా వారు తమ అభివృద్ధి పనితోటే సమాధానం చెబుతున్నారని తెలిపారు.



వానకు తడిసి ముద్దైన ధాన్యం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రకృతి పైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్న రైతుకు ప్రతి సీజన్‌లోనూ నష్టాలు కష్టాలు, తప్పడం లేదు. అతివృష్టి ఏర్పడిన, అనావృష్టి ఏర్పడిన రైతుకు నష్టమే కలిగిస్తాయి. ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు కష్టాలు వైఫైలా ఉంటాయని చెప్పక తప్పదు. గురువారం కురిసిన వర్షానికి స్థానిక మార్కెట్ యార్డులో పోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. పది, పదిహేను రోజులుగా రైతులు ధాన్యాన్ని తీసుకొచ్చి మార్కెట్‌యార్డులో కొనుగోలు కోసం పోసి ఎదురుచూస్తున్నారు. మరికొందరూ రైతులు ధాన్యాన్ని ఎండకు ఆర పెట్టుకున్న సమయంలో వర్షం కురవడంతో తడిసిముద్దయ్యాయి. ఇదిలా ఉంటే కోతులు మరోలా రైతుకు నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి. వెంటనే కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి, వర్షానికి తడిసినధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులు కన్నీరు పెడుతూ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

మోడల్ స్కూల్ నుండి జాతీయ రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మోడల్ స్కూల్ నుండి 65వ నెంబర్ జాతీయ రహదారి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండలఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణకేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు అనేక గ్రామాల నుండి మోడల్‌స్కూల్‌కు విద్యనభ్యసించేందుకు ఆటోలు, బైకులు, సైకిళ్లపై వస్తున్నట్టు తెలిపారు. మట్టి రోడ్డులో గుంతలు ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా పూర్తిచేయలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి, సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు దాసరి ప్రకాశ్, జోగు విక్రమ్, చింతల మణికంఠ, రాము, మణి పాల్గొన్నారు.



గీతకార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

గీత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడన్నలకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సేఫ్టీ మోకులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. గీత కార్మికుల రక్షణకు, కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో, వాటిని అరికట్టడానికి గౌడనల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి, గౌడన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ అకిట్లను అందజేస్తున్నామన్నారు. దశలవారీగా గౌడ్ అన్నలకు ట్రైనింగ్ ఇచ్చి కిట్లను అందజేస్తామన్నారు. నియోజకవర్గం లోని 200 మంది గీతా కార్మికులకు సేఫ్టీ మోకులు, కాటమయ్య రక్షణ కిట్లు ఎక్సైజ్ శాఖ, బిసి వెల్ఫేర్ శాఖల ఆధ్వర్యంలో అందజేయడం సంతృప్తినిచ్చిందన్నారు. తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల నివారణకు, మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో ప్రమాదాల నివారణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ బెంషాలం, ఆర్డిఓ అమరేందర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య , ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులు, ఆలేర్, మోత్కూర్, భువనగిరి ఎక్సైజ్ సీఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రైతు సంక్షేమం కోసం కృషి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, గురువారం నార్కట్‌పల్లి మండలంలోని షాపల్లి, నక్కలపల్లి, పల్లెపహాడ్, అమ్మనబోల్, అక్కెనపల్లి, చిన్నతుమ్మలగూడెం, తొండలవాయ్, తిరుమలగిరి, మాండ్ర, బ్రాహ్మణవెల్లెంలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వెంక టేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి సుధాకర్, మండల వ్యవసాయాధికారి వెంకన్న, ఏపీఎం శ్రీదేవి, గ్రామ సెక్రటరీలు, మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మండల నాయకులు సట్టు సత్తయ్య, రెగట్టే నర్సింహ రెడ్డి, బండ అమృత రెడ్డి, బండ సాగర్ రెడ్డి , సాగర్ల సైదులు, వారల రమేష్, గడుసు శశిధర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



'సమగ్ర కులగణన చేపట్టాలి'

నవతెలంగాణ-సూర్యాపేట




సమగ్ర కుల గణన వెంటనే చేపట్టి బీసీ కమిషన్ విధివిధానాలు మీడియా ద్వారా విడుదల చేయాలని సీనియర్ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. జన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక శ్రీనిధి జూనియర్ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజనుల సమస్యలు రోజు రోజు అధికమైపోతున్నాయని ఇవి తగ్గాలంటే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యుయస్ ద్వారా ఎస్సి, ఎస్టీ, బిసి, ఓసిలలో ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. సభాధ్యక్షులు తగుళ్ళ జనార్దన్ మాట్లాడుతూ సమగ్ర కుల గణన న్యాయబద్ధంగా జరగాలన్నారు. త్వరలో జిల్లా కేంద్రం నుండి బహుజన మహా సభను లక్ష మందితో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధరావత్ నాగేందర్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమకారులు గుండాల సందీప్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీరన్న యాదవ్, చామకూరి మహేందర్, పచ్చిపాల ఎల్లేష్, దుబాని మల్లేష్, నాగరాజ్, సాయి, మహేష్, గోవర్ధన్, రాజు, వీరబాబు, నాగు, రవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో వాహనదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-కోదాడరూరల్

వాహనదారులు రాష్ట్ర సరిహద్దుల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వచ్చిన వరదల కారణంగా పాలేరు వాగుపై రెండు బ్రిడ్జిలను నిర్మించారు. వరదలకు విజయవాడ వైపు బ్రిడ్జి కొంతమేరకు కూలిపోవడంతో హైదరాబాద్ వైపు వెళ్లే బ్రిడ్జ్ మీదగా వాహనాలను పంపిస్తున్నారు. దీంతో దసరా దీపావళి పండుగలు రావడంతో వాహనాల తాకిడి ఎక్కువైంది. వాహనదారులు తమ సొంత గూటికి వెళుతూ మరల తిరుగు ప్రయాణం చేస్తూ ఇలా ప్రయాణం సాగించడంతో రాష్ట్ర సరిహద్దుల్లో అనే ఇబ్బందులు పడుతున్నారు. 50 రోజులు గడిచిన ఇంతవరకు బ్రిడ్జికి మరమ్మతులు చేయించలేదని వాహనదారులు వాపోతున్నారు. బ్రిడ్జిపై ఎవరు వెళ్లకుండా ఇసుక మూటలను భారి కేడ్లు ఏర్పాటు చేశారే తప్ప బ్రిడ్జి మరమ్మత్తులు కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. బ్రిడ్జి తెలంగాణ వైపు కాకుండా ఆంధ్ర రాష్ట్రం వైపు కొంత మేరకు కూలింది. 65వ నెంబర్ జాతీయ రహదారి పై గంటకు కొన్ని వందల వాహనాలు వెళుతూ ఉంటాయి. హైదరాబాద్ నుండి ప్రయాణం సాఫీగా సాగుతూ ఒక్కసారిగా రాష్ట్ర సరిహద్దుకు రాగానే ఓకే బ్రిడ్జిపై అనేక వాహనాలు వెళ్తుండడంతో సమయం ఎక్కువగా పడుతుంది అని పలువురు వాహనదారులు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన బ్రిడ్జి మరమ్మత్తులు చేపించాలని కోరుతున్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శేష కుమార్ అన్నారు. గురువారం ఐకెపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ సాయి శ్రీజన, ఏపీఎం రాంబాబు, సీసీ యాదగిరి, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు, ఐకెపి కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా కోర్టు
సూర్యాపేట గారి సమక్షంలో
Transfer O.P.No: 04 OF 2024

Between:
1.నంద్యాల సువర్ణ
2. కొండేటి విమల ...ట్రాన్స్‌ఫర్ పిటిషనర్లు
మరియు
సంకేపల్లి సుజాత & ఇతరులు
...రెస్పాండెంట్స్

To,
1. గుర్రం వనజ, భర్త: లేట్ రవిందర్ రెడ్డి, వయస్సు:60 సం॥లు, వృత్తి: గృహిణి. (R4).
2. గుర్రం దీప్ చంద్, తండ్రి: లేట్ రవిందర్ రెడ్డి, వయస్సు: 40 సం॥లు, వృత్తి: ఐ.టి. ఉద్యోగి. (R5).
3. వడ్డె దీప్తి, తండ్రి: లేట్ రవిందర్ రెడ్డి, వయస్సు: 38 సం॥లు,వృత్తి:గృహిణి.(R6).

అందరి నివాసం: కుడ కుడ గ్రామము, సూర్యాపేట పట్టణము మరియు జిల్లా.

పై పిటిషన్ దారులు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూర్యాపేటలో పెండింగ్ ఉన్న ఒ.యస్.నెం: 92/2021 అను దావా పై కోర్టుకు బదిలీ చేయుట కొరకు పై పిటిషన్ వేయడం జరిగినది. అందులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీకు ముట్టక తిరిగి వాపసు వచ్చుచున్నవి. కావున పై కేసు తేది: 30.10.2024న మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావున మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కానీ పై వాయిదాకు పై కోర్టులో హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షములో కేసు తీర్మాణించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గ్రంథి వెంకటేశ్వర్లు
బి.ఎ.,ఎల్.ఎల్.బి.
గడ్డల శ్రీనివాస్, గ్రంథి శ్రీకాంత్
న్యాయవాదులు,సూర్యాపేట.
సెల్:9440574136.

NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT NALGONDA
I.A.No.537 OF 2024 IN I.A.No.538 OF 2024 IN I.A.No.539 OF 2024 IN I.A.No.540 OF 2024 IN MV.OP.No.215/2014

Between:
Palamuri Ramesh ....Petitioner/s
AND
Md.Naseeruddin
(Since Died) & Others
....Respondent/s

To,
Respondent No.3
Mohammad Tameem S/o. Buranuddin, Age: 39 Yeras,Occ: Driver, R/o.H.No.7-144, Patanwadi, Devarakonda Town & Mandal, Nalgonda Dist.
(Driver of Indica Car Bearing No.AP12TV0286)

Take notice that the above named Petitioner/s filed the above case for grant of compensation against you and the said case is posted to 23/10/2024 for your appearance. Therefore, you are hereby informed to be present on 23/10/2024 at 10.30 A.M., in person or through Pleader before the above said court, failing which the matter will be decided against your absence.

// BY ORDER OF THE COURT//
REGATTE BHUPAL REDDY
PADAM SEENAIAH
Advocates, Nalgonda.
Nalgonda
Date:17.10.2024.

PUBLIC NOTICE

All the public in general are hereby informed that one **Smt. Peddi Jayamma, W/o.Praveen, R/o. Kattangur Village and Mandal** is proposing to mortgage his/her owned schedule property in faovur of **Shriram Finance Ltd., NAKREKAL Branch** towards collateral security for obtaining loan. If any body has got any objection or claim / charge over the schedule property may approach the below mentioned office within one week with authenticated documents in support of their claim, otherwise my client would proceed to sanction the loan.

SCHEDULE OF THE PROPERTY

Plot No. 247 to an extent of 170 Sq.Yards equivalent to 142.13 Sq.Meters in Sy.No. 7 A1, 7E, 7 Vu, 9 A, 10 A, 11 A2 of Kattangur Revenue Village, situated at Block No.02, Kattangur Grampanchayat, Kattangur Mandal, Nalgonda District and bounded by:-
North: Plot No.248
South: 33 Feet Way
East: 18 Feet Way
West: Kalimera Road

M.ESHWAR KUMAR
B.Com.,(Hon's.) LL.B.
Advocate & Notary
Suryapet,Cell:9848198660.

ప్రిన్సిపల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి
కోర్టు గుంటూరు
I.A.No.2883 OF 2022
IN
O.S.No.246 OF 2014

Between:
షేక్ చింతపల్లి హుస్సేన్ బీ ....పిటిషనర్
మరియు
షేక్ నాగుల్‌బీ భర్త: ఖాసీం,వయస్సు:30 సం॥లు,R/o.కిష్టాపురం గ్రామం,మెళ్ళచెరువు మం॥,సూర్యాపేట జిల్లా.
....రెస్పాండెంట్ నెం.3

మీకు అనగా రెస్పాండెంట్ గారికి పై కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువల్ల మీకు నోటీసు నిమిత్తం కోర్టువారు తేది:01.11.2024 న వాయిదా వేసివున్నారు. పై తెలిపిన వాయిదాకు రెస్పాండెంట్‌గారు వ్యక్తిగతంగా గానీ, లాయర్ ద్వారా గానీ తేది:01.11.2024 ఉదయం 10.30 ని॥లకు పై కోర్టుయందు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలియజేయగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మాణము చేయగలరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఉల్లం శేషగిరిరావు అడ్వకేట్
హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
సెల్:8639058779.
స్థలం: గుంటూరు.

మహారాజ శ్రీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి
న్యాయస్థానం : దేవరకొండ
ఓ.ఎస్.నెం.201/2024

దిగువ వారి మధ్య:
1.చెట్టిపల్లి లాలమ్మ భర్త శ్రీ.శే. చంద్రయ్య, వయస్సు: 72 సం,లు, వృత్తి : వ్యవసాయం,
2.చెట్టిపల్లి శ్రీరాములు తండ్రి, కీ.శే. చంద్రయ్య వయసు: 58 సం,లు, వృత్తి : వ్యవసాయం,
3. చెట్టిపల్లి కృష్ణయ్య @ కృష్ణ,తండ్రి కీ.శే. చంద్రయ్య,వయస్సు: 52 సం,లు వృత్తి : వ్యవసాయం,
4. చెట్టిపల్లి ఎల్లయ్య తండ్రి శ్రీ.శే. లింగయ్య, వయస్సు:74 సం,లు, వృత్తి : వ్యవసాయం,
5. చెట్టిపల్లి రామకృష్ణయ్య తండ్రి, శ్రీ. శే. లింగయ్య, వయస్సు: 72 సం,లు, వృత్తి : వ్యవసాయం,
6.చెట్టిపల్లి రాములమ్మ భర్త శ్రీ.శే.బుచ్చయ్య వయస్సు: 60 సం,లు, వృత్తి : వ్యవసాయం,
7. చెట్టిపల్లి నాగభూషణం తండ్రి కీ.శే. బుచ్చయ్య,వయస్సు: 44 సం,లు, వృత్తి : వ్యవసాయం,
8. చెట్టిపల్లి యాదయ్య తండ్రి శ్రీ.శే. బుచ్చయ్య వయస్సు: 37 సం,లు, వృత్తి : వ్యవసాయం,
9. చెట్టిపల్లి శేఖర్ తండ్రి శ్రీ.శే. బుచ్చయ్య వయస్సు: 36 సం,లు వృత్తి : వ్యవసాయం,
10.చెట్టిపల్లి రామకృష్ణ తండ్రి కీ.శే. బుచ్చయ్య,వయస్సు:32 సం.లు, వృత్తి : వ్యవసాయం,
11. చెట్టిపల్లి విష్ణు తండ్రి శ్రీ.శే.లచ్చయ్య, వయస్సు: 37 సం,లు,వృత్తి : వ్యవసాయం,
12. చెట్టిపల్లి సురేష్ తండ్రి కీ.శే.లచ్చయ్య, వయస్సు: 31 సం,లు. వృత్తి : వ్యవసాయం,
అందరి సామూహిక చిరునామా గ్రామము పసునూరు,మం॥ నాంపల్లి, జిల్లా నల్గొండ.
....వాది

మరియు
1.టూ / సంబంధితులందరికి
2. జిల్లా కలెక్టర్, నల్లగొండ
3. తహశీల్దార్, నాంపల్లి మండలం.
....ప్రతివాదులు

పై వాదులమైన మాకు శ్రీ శ్రీ.శే. చెట్టిపల్లి రామయ్య తండ్రి లచ్చయ్య గారు వారి భార్య చెట్టిపల్లి బక్కమ్మ భర్త రామయ్య గారు మా చిన్ననాన, చిన్నమ్మ గార్లువీరు కొంత కాలం క్రితం మరణించి నందునా వారికి ఎలాంటి సంతానము లేనందునా వారి తమ్ముడుచెట్టిపల్లి లింగయ్య తండ్రి లచ్చయ్య గారి పిల్లమయిన మేము మాత్రమే ఉన్నమన్ని తెలియజేయు చువారికి రెండవ శ్రేణి వారసులముగా ఉన్నామని మారియువారికి ఉన్న భూమి సర్వే నెం. 337/A13 లోని, ఏ 2.26 గుంటలా, పసునూరు గ్రామ శివారులో గల భూమికి, పై వాదులమైనమమ్మల్ని ద్వితీయ శ్రేణి వారసులుగా ప్రకటించమని / డిక్లేర్ కోరుతూ వారసత్వ ధృవీకరణ పత్రము కొరకు పై కోర్టు వారి ఎదుట ధావా వేసి యున్నాముకావునా ఇట్టి విషయమై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయియతపై కోర్టు వారి ఎదుట తేది. 10-12-2024 రోజు ఉదయము 10:30 నిమిషములకు హాజరు అయి మీయొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు. లేనిచో కోర్టు వారు చట్టప్రకారముతీర్పు చెప్పగలరు.

(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
మహమ్మద్ శౌకత్ అలీ
అడ్వకేట్,దేవరకొండ.
సెల్:9440885683.

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANT
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: NALGONDA.
Arbitration claim petition No. MNL/NLG/350/2024

Between :-
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR,
Represented by its Foreman cum Managing Director Smt. A. Sulochana
....DISPUTANT
AND
1. Sri. Sunkoju Kannaiah, S/o.Narsimha Chary, age:47 years, Occ: Business, R/O.H.No,2-63/1, B.C Colony, Hanuman Nagar, Valigonda, Yadadri - Bhongir Dist. Cell No.98491 12269.
2. Sri. Thorupunoori Venkata Swamy, S/o.Yellaiah, age: 47 years, Occ: Sri Sai Agencies, Dealer: Exide & Amron, Near: SBI Valigonda, Yadadri - Bhongir Dist. Cell No.9866453567.
3. Sri. Ravula Sanjeeva Reddy, S/o. Yadi Reddy, age: 45 years, Occ: Sri Santhoshi Automobiles, Main Road, Valigonda, R/O. H.No. 6-192, Near: SBI,Valigonda, Yadadri - Bhongir Dist. Cell No.9849112389.
4. Sri. Pulimamidi Balakrishna, S/O. Bala Chary, age: 38 years, Occ: Wood Furniture Works, R/O.H.No.1-49/2 ,Valigonda, Yadadri - Bhongir Dist. Cell No.9704188196.
5. Sri. Pulimamidi Balanarsimha, S/O.Bala Chary, Occ: Laxmi Narsimha Wood Furniture,Valigonda, R/O.H.No. 1-49/2, Valigonda, Yadadri - Bhongir Dist. Cell No.9866609002.
6. Sri. Kannekanti Rama Chari, S/O. BAshaiah, age: 59 years,Occ: Gold smith, Near Gandhi Statue, Velva rthy Road, Valigonda, Yadadri - Bhongir Dist.. Cell No.9951017006.
7. Smt. Sunkoju Vani, W/O. Kannaiah, age: 40 years,Occ: Business, R/O. H.No,2-63/1, B.C Colony,Hanuman Nagar, Valigonda, Yadadri Bhongir Dist. Cell No.81068522601.
....OPPONENTS

Whereas the above named disputant filed the dispute against all the opponents for nonpayment of subscription U/S 32 of Chit Fund Act, 1982 You are hereby required to appear before the Deputy Registrar of Chit / Arbitrator Nalgonda in person or by pleader duly on 30-10-2024 at 11:00 AM, at District Registrar Office, Municipal Complex, Nalgonda as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// **By order of the Dy.Registrar of Chits**//
//**Arbitrator,Nalgonda Town & Dist**//

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANT
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: NALGONDA.
Arbitration claim petition No. MNL/NLG/339/2024

Between:
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR,
Represented by its Foreman cum Managing Director Smt. A. Sulochana
....DISPUTANT
AND
1. Smt. P. Sandhya, D/o.Narsi Reddy age: 52 years, Occ: Sandhya Narsing Home, Vidya Nagar, Bhongr, Yadadri - Bhongir Dist. Cell No. 9848353566.
2.Smt.E.Lalitha,D/o.Ramchandraiah,age: 47years, Occ:MPHA(F),PHC, Mulkanur, Garla Maindal, Mahaboob abad Dist. Cell No. 9866927594.
3. Sri. B. Ganesh, S/o. Chitti Babu,, age: 44 years, Occ: Head Constable, Employee No.1874, TSSPF, Secretariate, Hyderabad. Cell No. 9494307577.
4. Sri.G.Srihari,S/o. Dhanaiah,age: 47 years, Occ: Ashwini Lab, Manasa Hospital, Meena Nagar, Bhongir, Yadadri - Bhongir Dist. Cell No. 8866023097.
5. Sri. B. Poorna Chander, S/o. Rajaiah, age: 49 years, Occ: BRR Communication,H.No.1-7-136, Station Road, Bhongir, Yadadri Bhongir Dist. Cell No. 9396743883.
6. Sri. M. Sathish, S/o. Yadagiri, age 49 years, Occ Medical Shop, C/o. Sandhya Hospital, Vidya Nagar, Bhongir Yadadri-Bhongir Dist.Cell No.9396743488.
....OPPONENTS

Whereas the above named disputant filed the dispute against all the opponents for nonpayment of subscription U/S 32 of Chit Fund Act, 1982 You are hereby required to appear before the Deputy Registrar of Chit / Arbitrator Nalgonda in person or by pleader duly on 30-10-2024 at 11:00 AM, at District Registrar Office, Municipal Complex, Nalgonda as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// **By order of the Dy.Registrar of Chits**//
//**Arbitrator,Nalgonda Town & Dist**//

SUMMONS, NOTICES AND FIXING OF DATES, PLACE ETC IN CONNECTION WITH THE DISPUTANT
(Rule 50 of the A.P. Chit Funds Rules, 2008)
BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: NALGONDA.
Arbitration claim petition No. MNL/NLG/338/2024

Between :-
M/s. PADMODAYA CHIT FUND PVT. LTD., BHONGIR,
Represented by its Foreman cum Managing Director Smt. A. Sulochana
...DISPUTANT
AND
1. Smt. Ch. Swapna,W/o. Harikrishna, age:39 years,Occ: Sai Manikanta Boutique,H.No.3-10-134,Kisan Nagar, Bhongir, Yadadri - Bhongir Dist.Cell No.966358666.
2. Sri, Ch. Harikrishna, S/O.Bal Raj, age: 45 years,Occ: Ganesh Maharaj Traders,Gunj,Bhongir, H.No.3-10-134, Kisan Nagar, Bhongir Town, Yadadri-Bhongir Dist.Cell No.966358666.
3. Sri, Chenna Ramulu, S/o. Chenna Sathaiah, age: 66 years, Occ: Sri Rama Kiranam,H.No.1-3-109/1, Kisan Nagar, Bhongir, Yadadri Bhongir Dist. Cell No.7702525751.
4. Sri. Chenna Gouri Shankar, S/o. Sathaiah, age: 56 years, Occ: Civil Contractor,H.No.1-4-44,Pragathi Nagar, Bhongir, Yadaddri Bhongir Dist.Cell No. 99488 94944.
5. Sri, Chenna Mahesh, S/O.Bal Raj, age 42 years, Occ: Business, H.No.3-10-34,Baharpet, Bhongir Town, Yadadri - Bhongir Dist. Cell No. 9866696444.
6. Sri, Chenna Laxman, S/O. Sathaiah, age 63 years,Occ: Padmaja Jwellers,H.No.1-4-13/A, Tata Nagar, Bhongir, Yadadri - Bhongir Dist. Cell No.9885406600
....OPPONENTS

Whereas the above named disputant filed the dispute against all the opponents for nonpayment of subscription U/S 32 of Chit Fund Act, 1982 You are hereby required to appear before the Deputy Registrar of Chit / Arbitrator Nalgonda in person or by pleader duly on 30-10-2024 at 11:00 AM, at District Registrar Office, Municipal Complex, Nalgonda as to show cause why this application should not be compiled with that we may cause for to be done. And also take notice that in default of your appearance is made on the above mentioned date and time and no counter is filed the case will be disposed off on its merits as exparte.

// **By order of the Dy.Registrar of Chits**//
//**Arbitrator,Nalgonda Town & Dist**//

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు
సూర్యాపేట గారి సమక్షంలో
I.A.No: 220 OF 2022
IN
O.S.No. 04 OF 2022

Between:-
నంద్యాల సువర్ణ మరియు ఇతరులు.
....పిటిషనర్లు/ప్రపోస్ట్ డిఫెండెంట్స్ 7 To 10.
మరియు
గుర్రం భవాని రెడ్డి & ఇతరులు
....రెస్పాండెంట్స్

To,
1. ఉప్పల లయదీపిక, తండ్రి: ఉప్పల శ్రీనివాస్, వయస్సు: 21 సం॥లు, వృత్తి: విద్యార్థిని, (R-3).
2. ఉప్పల పద్మశ్రీ, భర్త: శ్రీనివాస్, వయస్సు :42 సం॥లు వృత్తి: గృహిణి. (R-4).
3. ఉప్పల శ్రీనివాస్, తండ్రి: లింగయ్య, వయస్సు: 54 సం॥లు, వృత్తి:(R-5).

అందరి నివాసం: ఇం.నెం: 1-2-270/89/14/1, కృష్ణానగర్ కాలని, సూర్యాపేట పట్టణము మరియు జిల్లా.

4. గుర్రం వనజ, భర్త: లేట్ రవిందర్ రెడ్డి, వయస్సు: 60 సం॥లు, వృత్తి: గృహిణి. (R-10).
5. గుర్రం దీప్ చంద్, తండ్రి: లేట్ రవిందర్ రెడ్డి, వయస్సు: 40 సం॥లు, వృత్తి: ఐ.టి. ఉద్యోగి. (R-11).
6. వడ్డె దీప్తి, తండ్రి: లేట్ రవిందర్ రెడ్డి, వయస్సు: 38 సం॥లు, వృత్తి: గృహిణి. (R-12).

అందరి నివాసం: కుడ కుడ గ్రామము, సూర్యాపేట పట్టణము మరియు జిల్లా.

పై కేసులో పిటిషనర్లు/ప్రపోస్ట్ డిఫెండెంట్స్ 7 To 10 అనువారు వారిని డిఫెండెంట్స్ నెం 7 To 10 గా మరియు రెస్పాండెంట్స్ నెం: 9 To 12 ను, ప్రతివాదుల నెం. D11 To D14 గా పై దావాలో చేర్చుటకు పై పిటిషను వేయనైనది. అందులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీకు ముట్టక తిరిగి వాపసు వచ్చుచున్నవి. కావున పై కేసు తేది: 07.11.2024న మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావున మీరు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కానీ పై వాయిదాకు పై కోర్టులో హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షములో కేసు తీర్మాణించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
గ్రంథి వెంకటేశ్వర్లు
బి.ఎ.,ఎల్.ఎల్.బి.
గడ్డల శ్రీనివాస్, గ్రంథి శ్రీకాంత్
న్యాయవాదులు,సూర్యాపేట.
సెల్:9440574136.

రాజాపేటలో వాల్మీకి జయంతి

నవతెలంగాణ-రాజపేట

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కే.నాగవేణి ఆధ్వర్యంలో గురువారం వాల్మీకి జయంతి నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పర్య వేక్షకులు,కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్లో రైతులు తమ ఎరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని మార్కెట్లో అమ్మకానికి పోసి పక్షం రోజులుగా కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నరని వెంటనే కొనుగోళు కేంద్రాన్ని ప్రారంభించాలని పీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్లో రాశులుగా పోసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించక పోవడం దారుణమన్నారు. వెంటనే ప్రారంభించక పోతే, రోడ్డెక్కి రైతాంగంతో కల్సి పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్,రామన్నపేట మండలం నాయకులు గోగు రమేష్యాదవ్, నన్నూరి శంకర్రెడ్డి, నన్నూరి యాదగిరిరెడ్డి, మోటే అంజయ్యా యాదవ్, బొడ్డుపల్లి కాడయ్య, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

విప్లవ పార్టీలు ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉంది

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా చేసుకొని, పోరాడుతున్న, విప్లవ పార్టీలోకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని సిపీఐఎంఎల్ ఎన్డీఆర్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు.ఆలేరు మండలకేంద్రంలో గురువారం ఆర్యవైశ్య భవనంలో సీపీఐఎంఎల్ ఎన్డీఆర్ ప్రథమ ఆవిర్భావ సభ పార్టీ జిల్లా కార్యదర్శి పంగ రవి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సహజ ప్రకృతి సంపదను కేంద్ర ప్రభుత్వ మద్దతుతో దోచుకెళ్ళడానికి బహుళ జాతి కంపెనీలు,వివిధ పేర్లతో ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారుఈ సభలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పంగ రవి, ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య,ఏఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు జన్నె మల్లేష్, సీపీఐ(ఎంఎల్)ఎన్డిఆర్ డివిజన్ కార్యదర్శి వస్పారి బాల మల్లేష్,ఏఐకెఎంఎస్ నాయకులు కొత్తపేట చంద్రయ్య, పీఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి,పార్టీ శ్రేణులు జై మల్లేష్,జే రాజ్యం,పి.లక్ష్మీనర్సయ్య, సత్తిరెడ్డి, ఐల రాములు,ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల్లో కాల్వ పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-రాజపేట

ఆలేరు నియోజకవర్గంలోని మండలంలోని పలు గ్రామాలకు కాల్వల ద్వారా సాగునీరు అందించే 15వ, ప్యాకేజీ పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత దాదాపు పూర్తి చేయగా మిగిలిన కాల్వను మూడు నెలల్లో పూర్తి చేస్తానని అవసరమైతే సొంత డబ్బులు వెచ్చిస్తానని ప్రకటించిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీని నెరవేర్చినట్లయితే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని బీఆర్ఎస్ రాజపేట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజపేట మండల కేంద్రంలో బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుమలేశ్ మాట్లాడుతూ కాలువను పరిశీలించి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కాల్వ పనులు పూర్తి చేస్తే నీళు వస్తాయని ఫోన్ సంభాషణలో చెప్పడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మూడునెలల్లో సొంత నిధులతో కాల్వ తవిస్తానని మాట ఇచ్చాడని, ఈ మాటను రాజాపేట మండల బీఆర్ఎస్ పూర్తిగా స్వాగతిస్తు, సంతోషిస్తున్నామన్నారు.మూడు నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తే పాలాభిషేకం చేస్తామని రైతుకళ్ళలో ఆనందం చూడడమే బిఆరెస్ ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలం కాచారం గురువారం, పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎడ్ల సుగుణమ్మరాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకెళ్లాలి

నవతెలంగాణ-గరిదేపల్లి

అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకెళ్లాలని హుజూర్నగర్ సీఐ చరమందరాజు అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ఆనాడు వారు తీసుకువచ్చిన రాజ్యాంగ సూత్రాలు నేటికీ అమలు కావడం వారి దార్శనికతకు నిదర్శనమన్నారు. యువత అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని చదువు ద్వారా ఏమైనా సాధించవచ్చు అని నిరూపించాలన్నారు. మనిషి దగ్గర నుంచి సంపదను, ఆస్తిని, ఏదైనా దోపిడీ చేయవచ్చు గాని జ్ఞానాన్ని ఎవరు దోపిడీ చేయలేరని అందుకే ఆ జ్ఞానాన్ని పెంచుకొని అంబేద్కర్ బాటలో నడవాలని ఆయన యువతను కోరారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత పదవుల వైపు, ఉన్నత చదువుల వైపు వెళ్లి ఉన్నత ఉద్యోగాలు సాధించి గ్రామానికి, కుటుంబానికి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలి అన్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, పెన్ హడ్ ఎస్సై రవీందర్, మాజీ ఎంపీపీ కటికం రమేష్, గ్రామ పెద్దలు మాశెట్టి శ్రీహరి, ఆరేపూరి నారాయణ, మేకల శోభన్ బాబు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టాలు అక్రమంగా మార్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ధర్నా

నవతెలంగాణ-చింతపల్లి



పట్టాలను అక్రమంగా మార్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం వింజమూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ వింజమూరు గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 24లో ప్రభుత్వ ఇనాం భూమి ఏ 2-18ల భూమి కి సంబంధించిన ఇనాం భూమి, వారసత్వంగా గతంలో ఉన్న రైతులకు ప్రభుత్వం వారు ఓవర్సీ సర్టిఫికెట్ను అందజేశారన్నారు. కానీ అదే గ్రామానికి చెందిన కొంతమంది రైతులు గత రాజకీయ నాయకులు పలుకుబడితో వారసత్వంగా వస్తున్న ఇనాం భూములను కూడా పట్టా మార్పిడి చేశారని ఆరోపించారు.ఒకా కొంత భూమి ధరణిలో తమ పేరు లేకున్నా వారసత్వంగా సాగు చేసుకుంటున్నారని ఆరోపించారు. మిగతా భూమి రెండెకరాల 18 గుంటల భూమిని వారసత్వంగా చేయకుండా తప్పుడుగా పట్టా చేయించారన్నారు.తక్షణమే విచారణ జరిపించి, సర్వే చేసి నిజానిజాలు తెలుసుకుని ఎవరి వాటా ఎక్కడ ఉందని సర్వే చేయించి తమకు న్యాయం చేయాలని, లేకపోతే తహసీల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు.తప్పుడుగా పట్టామార్పి చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలని కోరారు.అనంతరం తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అరేకంటిఅంజయ్య, మొగులయ్య, జంగయ్య, ధనమ్మ,యాదమ్మ, నిర్మల,అలివేలు,ధనమ్మ జంగయ్య పాల్గొన్నారు.



ఆర్పీలకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

నవతెలంగాణ-భూదాన్పోచంపల్లి

ఆర్పీలకు పెండిండ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు డిమాండ్ చేశారు గురువారం ఆర్పీల సమావేశం రామసాని వసంత అధ్యక్షత నిర్వహించగా సమావేశానికి మంచాల మధు హాజరై మాట్లాడుతూ ఆర్పీలతో అనేక పనులు చేయించుకుంటూ కనీసం ఆరు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఆర్పీలకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి కనీసవేతనంతో పాటు ఉద్యోగ భద్రత ఆరోగ్యబీమా సౌకర్యాలను కల్పిస్తూ ప్రభుత్వ సెలవులను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పద్మ,అనురాధ, పద్మజ ,చంద్రిక, చంద్రకళ, సుజాత, సురేఖ, సంతోష, రమ్య పాల్గొన్నారు.



లతీఫ్బీ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన లతీఫ్ బీ ఇటీవల కాలంలో మరణించగా, నిరుపేద కుటుంబం కావడంతో వారి కుటుంబసభ్యులకు బీఆర్ ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ 5000 రూపాయలు ఆర్థికసాయంగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లిం నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.



లక్ష్మీ కుటుంబానికి సాయం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పట్టణంలోని స్థానిక కుమ్మరివాడలోని సిరిపంగా లక్ష్మి కుటుంబనికి స్థానిక వార్డ్ కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ యాదవ్ వారి కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వారి కుటుంబంనికి ఎల్లవేళల అండగ ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్, సరిత, బాలరాజులు పాల్గొన్నారు.

ధరలను అందుబాటులోకి తీసుకురావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ



నిత్యం పెరుగుతున్న ధరలను నియంత్రించి సామాన్యులకు ధరలను అందుబాటులో తీసుకోని రావాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవి నాయక్ పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం కేంద్ర కమిటీ మేరకు మిర్యాలగూడ మండలంలోని యాద్గార్పల్లి గ్రామంలో కూరగాయల దండతో పెరుగుతున్నటువంటి ధరలకు వ్యతిరేకంగా వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలు నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ధరలను నియంత్రణకు పూనుకోవాలని కోరారు. దినసరి కూలీ నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకు ఈ పెరుగుతున్న ధరలకు జీవితాన్ని ఎదురిదలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సామాన్యులు పండుగల సమయంలో నిత్యవసర వస్తువుల కోసం కూరగాయల కోసం మార్కెట్లో వెళితే వారు అక్కడున్నటువంటి ధరలను చూసి బెంబలెత్తిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అయినా సరే ఈ ప్రభుత్వాలు వాటిని నియంత్రణ చేయడం లో పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కనేకంటి రామకృష్ణ, శాఖ కార్యదర్శి వస్కూల సూర్యం, కన్నెకంటి సీతారములు, నీరజ, సైదులు, వెంకన్న, యశోద, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల భవనంలో శ్రీ కంచి కామకోటి ట్రస్టు వారి హైదరాబాద్ శంకర్ కంటి ఆస్పత్రి వారిచే పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా మూడోసారి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 150మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 90 మందిని కంటి శస్త్ర చికిత్సకు గుర్తించారు. వీరికి ఉచితంగా బీపి, షుగర్ పరీక్ష లు చేసి వారి సొంత వాహనం లో తీసుకెళ్లి కంటికి శస్త్ర చికిత్స చేసి మందులు ఇచ్చి తీసుకొస్తారని పూర్వ విద్యార్థుల ట్రస్ట్ వారు తెలిపారు. పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ సంస్థ ఏర్పడి పదేండ్లుపూర్తయివిజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. పూర్వ విద్యార్థుల సహకారంతో దాదాపు కోటి రూపాయలతో భవనం నిర్మించుకున్నట్లు తెలిపారు. ఈ సేవాసమితి చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో కి వెళ్లి హెల్త్ క్యాంపులు నిర్వహించి, పెద్ద పెద్ద జబ్బులకు స్పెషలిస్టులను పిలిపించి వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే.రంగారెడ్డి, సంస్థ అధ్యక్షులు ఎస్కే సైదులు, ప్రధాన కార్యదర్శి బత్తుల దామోదర్ రెడ్డి, కోశాధికారి పోరెండ్ల సత్యం,విసవరం రాంరెడ్డి, పుప్పాల మల్లయ్య,బోళ్ళ సోమిరెడ్డి, నగిరె పర్వతాలు, గంగయ్య, సంతోష్, కిరణ్, నాగయ్య పాల్గొన్నారు.

అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్గా రాజశేఖర్

నవతెలంగాణ-ఆలేరు టౌన్

టీజీఎస్పీడీసీఎల్ ఆలేరు సబ్ డివిజన్(ఆపరేషన్)అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా, టి రాజశేఖర్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి స్వాగతం తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో టీజీ ఎస్పీడీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పారునంది భాస్కర్, భువనగిరి డివిజన్ కమిటీ సభ్యులు పెరుమండ్ల స్వామి, బైరపాక ఇసాక్, పటేల్ గూడెం రమేష్, ఐలయ్య, గంప కృష్ణ, సముద్రాల చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.